ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

శుక్రవారం 27-11-2026 పేజీలు : 16

కల్వకుర్తిలో మానవత్వం చాటిన ఎడ్మ సత్యం

- మృతుని కుటుంబానికి ఎడ్మ కిష్టారెడ్డి ట్రస్ట్ ద్వారా రూ.5000 ఆర్థిక సాయం!
- కల్వకుర్తి మున్సిపాలిటీ 3వ వార్డులో విషాదం
- తాళ్ల రాము మృతితో శోకసంద్రంలో కుటుంబం

16 పేజీలో...



రూ.60 వేల లంచం

తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏడిఈ. రమేష్ బాబు..

▶ గద్వాల కృష్ణా రోడ్డులోని కార్యాలయంలో ఏసీబీ ట్రాప్..

అధికార వర్గాల్లో కలకలం..

గద్వాల నవంబర్ 26 (విజన్ ఆంధ్ర బ్యూరో) అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో మరో ప్రభుత్వ అధికారి చిక్కినట్లు సమాచారం. గద్వాల పట్టణంలోని కృష్ణా రోడ్డులో ఉన్న అడిషనల్ డివిజనల్ ఇంజనీరింగ్ (ఏడిఈ) కార్యాలయంలో పనిచేస్తున్న రమేష్ బాబు రూ. 60 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. లంచం తీసుకుంటున్న సమయంలో అధికారులు ట్రాప్ నిర్వహించి ఆయనను పట్టుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు ఏసీబీ చేపడుతున్న చర్యల్లో భాగంగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం. ఏడిఈ. కార్యాలయంలో జరిగిన ఈ పరిణామం సంబంధిత శాఖలో కలకలం రేపింది. లంచం డిమాండ్‌కు సంబంధించిన వివరాలు, ఏ పనికి సంబంధించి నగదు తీసుకుంటున్నారనే విషయాలు ఇంకా వెల్లడికావాల్సి ఉంది. ఏసీబీ అధికారులు తదుపరి విచారణ చేపడుతున్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

500 మీటర్ల జాతీయ జెండాతో రబీంద్ర విద్యార్థుల తిరంగా ర్యాలీ

2 పేజీలో...

వింటేజ్ కాఫీ రూ.1,500 కోట్ల పెట్టుబడి

- తొలి దశ యూనిట్‌కు మంత్రి భూమి పూజ
- ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా తెలంగాణ
- వింటేజ్ కాఫీ భారీ విస్తరణ.. 1,000 మందికి ఉపాధి
- యూరప్, అమెరికాకు తెలంగాణ కాఫీ ఎగుమతి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



గజ్వేల్, 26 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు హబ్‌గా ఎదుగుతున్న తెలంగాణలో కార్యకలాపాలను విస్తరించేందుకు 'వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్' ముందుకొచ్చింది. సిద్దిపేట జిల్లా వర్గల్‌లోని తెలంగాణ స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ లో సుమారు రూ.1,500 కోట్లతో రెండు దశల్లో 'ఫ్రీజ్ డ్రైడ్ ఇన్‌స్టంట్ కాఫీ' ప్లాంట్‌ను నిర్మించనుంది. ఏటా 5,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో తొలి దశలో ఏర్పాటు చేయబోయే యూనిట్ కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా

10 పేజీలో...

కరువు మండలంగా ప్రకటించాలని మంత్రికి వినతి



ముధోల్:నవంబర్26:విజన్ ఆంధ్ర : నియోజక వర్గాన్ని కరువు మండలం గా ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే గడ్డిగా రి విఠల్ రెడ్డి,ముధోల్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య గురువారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ పట్టణంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ముధోల్ నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టి లో ఉంచుకుని నియోజక వర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులకు, ప్రజల కు తగిన న్యాయం చేయా లని కోరారు. ముధోల్ మండలంలో ఇందిరమ్మ ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు మరిన్ని అవకాశాలు కల్పిం చాలన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పా టు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

అర్హులైన ప్రతి నిరుపేదకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- కాటారం డివిజన్‌లో 2,204 మందికి నూతన చేయూత పింఛన్లు..
- నెలకు రూ.54.23 లక్షల ఆర్థిక సహాయం
- ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటించాలి: – మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

3 పేజీలో...

ఎల్ నినో వల్ల తాగు నీరు, పశుసంపద పై ప్రభావం – అదనపు కలెక్టర్ నగేష్



5 పేజీలో...

మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో రూ.2.20 లక్షల ఎల్ఓసీ మంజూరు

-బాధిత కుటుంబానికి అందజేసిన దేవి రవీందర్, సర్పంచ్ శిల్ప నర్సింలు



కుకునూరుపల్లి, నవంబర్ 26, విజన్ ఆంధ్ర: మండలంలోని లకుడారం గ్రామానికి చెందిన చిక్కుడు వంశీ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వంశీ కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని మాజీ వైస్ ఎంపీపీ దేవి రవీందర్ మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన హరీష్ రావు రూ.2.20 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో దేవి రవీందర్, స్థానిక సర్పంచ్ శిల్ప నర్సింలు బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందించిన హరీష్ రావుకు, సహకరించిన స్థానిక నాయకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కళ, లావణ్య, ప్రమీల, గట్టు చంద్రం, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను గౌరవించాలి...

- అంబేద్కర్ ఆశయాలను ఆచరించాలి..

- విద్యార్థులకు హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి సూచన

కునూరుపల్లి, నవంబర్ 26, విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కూరెళ్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని, ఆయన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి హక్కులను కల్పించిందని వివరించారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్, నాగరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యానికి ప్రతిరూపం భారత రాజ్యాంగం

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంద రాజేష్



జన్నారం, నవంబర్ 26 (విజన్ ఆంధ్ర): భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద రాజేష్ అన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్స వాన్ని పురస్కరించుకుని గురువారంరోజున జన్నారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలకమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగానికి కట్టుబడి నడుచుకుంటామని నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు మంద రాజేష్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి గొప్ప విలువలను అందించిన భారత రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు చారిత్రాత్మకమైందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారత ప్రజాస్వామ్యానికి ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, దానికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుదిరే వెంకన్న, కవ్వాల్ గ్రామ సర్పంచ్ సక్రు నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హేమంత్ చారి, సోషల్ మీడియా కన్వీనర్ షాకిర్ అలీ, నాయకులు కంప సుధీర్, మామిడిపెల్లి ఇంద్రయ్య, గంగన్న యాదవ్, షేక్ ఇమ్రాన్, రాగుల శంకర్, మోసిన్ ఖాన్, ఏజాజ్, నర్సింగరావు, ఇక్బాల్, అబ్దుల్ ముజ్జు, ఈర్నాల గంగన్న, దూమల్ల ప్రవీణ్, యాతం నగేష్, మహేష్, సంతోష్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్‌కు నేను అర్హుడిని కాదా?

- రెండు కాళ్లు కోల్పోయి వీల్‌చైర్‌కే పరిమితమైన తోట రవి

- పింఛన్ జాబితాలో పేరు లేకపోవడంతో ఆవేదన



కాటారం డివిజన్ ప్రతినిధి, నవంబర్ 26 (విజన్ ఆంధ్ర): రెండేళ్ల క్రితం ఇసుక లారీ ఢీకొన్న ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి, నడవలేని స్థితిలో వీల్‌చైర్‌కే పరిమితమైన తోట రవి ఆసరా పింఛన్ కోసం ఎదురుచూస్తున్నాడు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి ప్రమాదంతో అశక్తుడిగా మారడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ప్రమాదానికి ముందు పనిచేస్తూ కుటుంబాన్ని పోషించిన రవి, ప్రస్తుతం తన జీవనాధారం కోల్పోయి ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం అందించే ఆసరా పింఛన్ తనకు కొంత ఆర్థిక భరోసా కల్పిస్తుందని భావించి పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అధికారులు పరిశీలించి పింఛన్ మంజూరవుతుందని ఆశించినప్పటికీ, తాజాగా విడుదలైన పింఛన్ జాబితాలో తన పేరు లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడు. రెండు కాళ్లు కోల్పోయి జీవనం సాగించలేని తనకు పింఛన్ ఎందుకు మంజూరు కాలేదని రవి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తన పరిస్థితిని అధికారులు మరోసారి పరిశీలించి, అర్హత మేరకు పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని తోట రవి కుటుంబ సభ్యులు

500 మీటర్ల జాతీయ జెండాతో రబీంద్ర విద్యార్థుల తిరంగా ర్యాలీ

- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 500 మంది విద్యార్థులతో దేశభక్తి ప్రదర్శన



ముధోల్, నవంబర్ 26:విజన్ ఆంధ్ర : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముధోల్ మండల కేంద్రంలోని రబీంద్ర పాఠశాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది విద్యార్థులు 500 మీటర్ల పొడవైన జాతీయ జెండాను చేతబూని స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల దేశభక్తి ప్రదర్శన పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను అందించిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే రాజ్యాంగ విలువలను అలవర్చుకొని క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు.రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు పౌరుల బాధ్యతలను కూడా ప్రతి ఒక్కరూ గుర్తించాలని విద్యార్థులు పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను గౌరవిస్తూ రాజ్యాంగ విలువలను పాటిస్తామని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతామని తెలిపారు.ఈ

కార్యక్రమంలో ముధోల్ సర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్ కరస్పాండ టంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, భీమ్ రావు దేశాయ్, తదితర వార్డ్ మెంబర్లు , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పత్తి పంట మాటున గంజాయి సాగు..

-రూ.28.46 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

- నిందితుడి అరెస్ట్

నిర్మల్, నవంబర్ 26:విజన్ అంధ్ర : నిర్మల్ జిల్లా మామడ మండలం తండ్ర గ్రామ పరిధిలోని ధన్జీనాయక్ తండా శివారులో పత్తి పంట మాటున అక్రమంగా సాగు చేస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో రూ. 28.46 లక్షల విలువైన 204 పచ్చి గంజాయి మొక్కలు, 54 ఎండిన గంజాయి మొక్కలు, 5.320 కిలోల ఎండిన గంజాయి ఆకులను స్వాధీనం చేసుకుని నిందితుడు కున్సోత్ రవి (43)ని అరెస్ట్ చేశారు.

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల సూచనల మేరకు డీఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో సోన్ సీఐ బి. గోవర్ధన్ రెడ్డి, మామడ ఎస్ఐ యు. మహేష్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. గంజాయి అక్రమ సాగు, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

మంచిర్యాల కార్పొరేషన్‌లో పూలే విగ్రహ ఏర్పాటుకు వెంటనే తీర్మానం చేయాలి

- గత పదేళ్లుగా విజ్ఞప్తులు చేస్తున్నాం

- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్



మంచిర్యాల(క్రైమ్), నవంబర్ 26: మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని కేటాయించి, రాబోయే కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో అజెండాలో చేర్చి అధికారిక తీర్మానం చేయాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌కు వినతిపత్రం సమర్పించి, విగ్రహ ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ?ఈ సందర్భంగా నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. భారతదేశంలో సామాజిక సమానత్వం, కుల వివక్ష నిర్మూలన, మహిళా విద్య, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయాలు భావితరాలకు నిరంతరం గుర్తుండేలా పట్టణంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గత పదేళ్లుగా మున్సిపాలిటీ, ప్రస్తుతం కార్పొరేషన్ పరిధిలో విజ్ఞప్తులు చేస్తున్నా ఇంతవరకు అధికారిక అనుమతులు, తీర్మానం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పూలే విగ్రహ ఏర్పాటు కేవలం విగ్రహ ప్రతిష్ఠాపన మాత్రమే కాదని, అది సామాజిక న్యాయానికి, సమానత్వానికి, బహుజన ఆత్మగౌరవానికి ఇచ్చే గౌరవమని పేర్కొంటూ మేయర్, కార్పొరేషన్ పాలకవర్గం సానుకూలంగా స్పందించి కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులు వెల్ది సుదర్శన్, బీసీ సమాజ్ జిల్లా నాయకులు కర్ణకంటి రవీందర్, ది విశ్వకర్మ మహాసభ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగంటి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజాచారి, బీసీ సమాజ్ జిల్లా నాయకులు బియ్యాల సత్తయ్య, జక్కుం రవీందర్, పెద్దపల్లి సూరయ్య, సంద ప్రభాకర్, మాడిశెట్టి మహేష్, కొండు రాజు, చల్ల విజయ్ కుమార్, తాటిపాముల సమ్మయ్య, వెన్నంపల్లి మురళి, గుండ్ల లక్ష్మణ్, ముదెపల్లి రమేష్, వేముల నాగరాజు, పల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

అర్హులైన ప్రతి నిరుపేదకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



- కాటారం డివిజన్‌లో 2,204 మందికి నూతన చేయూత పింఛన్లు..

- నెలకు రూ.54.23 లక్షల ఆర్థిక సహాయం

- ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటించాలి:

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కాటారం డివిజన్ ప్రతినిధి, నవంబర్ 26 (విజన్ ఆంధ్ర):

అర్హులైన ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహిళలు, రైతులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేదలు, నిరుద్యోగ యువత సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. బుధవారం కాటారం మండల కేంద్రంలోని బీఎల్ఎం గార్డెన్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులతో కలిసి నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులకు కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పింఛన్ నగదును నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని, అర్హత ఉన్నప్పటికీ పింఛన్ రాని వారు ఎంపీడీవోలను సంప్రదించాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకత పాటించాలి

ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడత పూర్తయిందని, రెండో విడత అమలులో ఉందని మంత్రి తెలిపారు. రాబోయే విడతల్లో ఇళ్లు లేని అర్హులైన నిరుపేదలకు దశలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ ఒత్తిళ్లు, సిఫార్సులకు తావులేకుండా అర్హత ప్రాతిపదికన ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. అనర్హుల పేర్లను జాబితాల నుంచి తొలగించాలని స్పష్టం చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ బీమా ద్వారా రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కొనసాగిస్తామని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. దాదాపు 99 శాతం అర్హులైన కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లులు వస్తున్నాయన్నారు. తెల్ల రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్నబియ్యం పంపిణీ చేయడం ద్వారా పేద కుటుంబాలకు నెలకు రూ.1,500 నుంచి రూ.2,000 వరకు ఆదా అవుతోందని పేర్కొన్నారు.

యువతకు ఉపాధి.. ఆధునిక గ్రంథాలయాలు

కాటారం ప్రాంతంలో యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్, వస్త్ర పరిశ్రమ పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. వీటిని ఇతర మండలాలకు విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే గ్రామీణ యువతకు సౌకర్యాలు కల్పించేందుకు సంక్రాంతి అనంతరం కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మల్హర్ మండలాల్లో రూ.50 లక్షల చొప్పున, పలిమెలలో రూ.20 లక్షలతో ఆధునిక గ్రంథాలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుల పునరుద్ధరణకు చర్యలు

చిన్న కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుల పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. చిన్న కాళేశ్వరం భూసేకరణ పరిహారం అందని రైతుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.

కాటారం డివిజన్‌లో 2,204 మందికి పింఛన్లు

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6,536 నూతన పింఛన్లు మంజూరు కాగా, కాటారం డివిజన్‌లోని ఐదు మండలాల్లో 2,204 మందికి పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. ప్రజాపాలన, మీసేవ ద్వారా అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. కొత్త పింఛన్ల కోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ.54,23,264 ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. పింఛన్లు మంజూరు కాని అర్హులు సంబంధిత మండలాల్లోని హెల్ప్‌డెస్క్‌లు, ఎంపీడీవో కార్యాలయాలు లేదా మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తుల వివరాలను ఎంపీడీవో కార్యాలయంలో తెలుసుకోవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని తిరుమల, డీఆర్డీవో బాలకృష్ణ, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, విద్యుత్ నియంత్రణ మండలి సలహాదారు శశిభూషణ్ కాచే, వివిధ మండలాల తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అద్దూరి బాబు, సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.



ముధోల్ గ్రామ పంచాయతీలో

- రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ముధోల్:26నవంబర్:విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ముధోల్ లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ షబానా ఏజాజ్జోదిన్,సిద్ధార్థ యూత్, నయా బాధి చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ..భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నే టికీ 77 సంవత్సరాలు పూర్తయిందని తెలియజేశారు. రాజ్యాంగం ప్రతి పౌరుడుకి భద్రత, హక్కులు స్వేచ్ఛను కల్పించిందన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో ఆన్వర్ ఆలీ,,వార్డు సభ్యులు అబ్దుల్ ఖలీక్, అఫ్రోజ్ ఖాన్, విష్ణు, విశ్వంబర్, అబ్బు ఇతర వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ముధోల్ బుద్ధ నగర్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ముధోల్:26నవంబర్:విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన ముధోల్లోని బుద్ధ నగర్ లో గురువారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ముధోల్ లోని ,సిద్ధార్థ యూత్, నయా బాధి చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ..భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నే టికీ 77 సంవత్సరాలు పూర్తయిందని తెలియజేశారు. రాజ్యాంగం ప్రతి పౌరుడుకి భద్రత, హక్కులు స్వేచ్ఛను కల్పించిందన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో , మండల బీజేపీ అధ్యక్షులుకోరి పోతన్న,జోందలే ప్రభాకర్ విశ్వంబర్,అశోక్.అనిల్. గణేష్. పురుషోత్తం. సంబాజీ శోభా బాయి. మహేందర్ సిద్ధార్థ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఎల్లమ్మ తల్లి ఆలయంలో వైభవంగా మహాహోమం

- ఈ నెల 29న పోచమ్మ తల్లి బోనాలు,

- డిసెంబర్ 1న ఎల్లమ్మ తల్లి బోనాలు



జన్నారం: మండలంలోని పొనకల్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో మహాహోమం నిర్వహించారు. గౌడ కులస్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకోవడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ ఆదివారంరోజున ఆలయం వద్ద పోచమ్మ తల్లి బోనాలు అదేవిధంగా డిసెంబర్ 1వ తేదీ మంగళవారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వుంటాయని ఈ కార్యక్రమాలకు మండల ప్రజలందరూ తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. బోనాల ఉత్సవాలను ఐకమత్యంతో ఘనంగా నిర్వహించేందుకు గౌడ కులస్తులతో పాటు అన్ని కులాలు, వర్గాల ప్రజలు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గౌడ కులస్తులు

కళ్లెంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత ముందుండాలి

- దళితరత్న డా. మబ్బు పరశురామ్

రాజ్యాంగ హక్కులు, విధులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలి



లింగాల గణపురం, నవంబర్ 26 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కళ్లెం గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా లింగాల గణపురం మండలం కళ్లెం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మబ్బు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దళితరత్న డా. మబ్బు పరశురామ్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించే మార్గాన్ని చూపించారని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులను ప్రతి ఒక్కరూ తెలుసుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమసమాజ నిర్మాణం కోసం యువత ముందువరుసలో నిలవాలని, అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగ విలువలను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ శోభ చంద్రమౌళి, ఉప సర్పంచ్ ఆరె సంపత్, మాజీ సర్పంచ్ మార్పు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు జిల్లాల పాపిరెడ్డి, దేవస్థాన చైర్మన్ జిల్లాల వెంకట్ రెడ్డి, సంఘం పెద్దలు మబ్బు ఆదాం, స్నేహ యూత్ అధ్యక్షుడు తిప్పారపు ప్రసాద్ తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని రాజ్యాంగ గొప్పతనాన్ని, ప్రజాస్వామ్య విలువలను వివరించారు. యువత, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సమక్షంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

యూత్ ఐకాన్ అవార్డు అందుకున్న మాసం అనిల్ కుమార్

విజన్ ఆంధ్ర,ఆదిలాబాద్ డెస్క్ నవంబర్ 26 : బోథ్ పట్టణ కేంద్రం కి చెందిన మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ యూత్ అవార్డు అందుకున్నారు ఈ అవార్డు ను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ మరియు మేర యువ భారత్ కో ఆర్డినేటర్ రాము చేతుల మీదుగా అదర్శ పాఠశాల లో అందుకున్నారు వివరాలకు వెళితే గురువారం రోజున స్థానిక ఆదర్శ పాఠశాల లో రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మేర యువ భారత్ లో భాగంగా లికేంద్రం ప్రభుత్వం నిర్వహిస్తున్న నాశ ముక్త్ యువ మరియు నాశ ముక్త్ బారత్ అభియాన్ లోలి భాగంగా కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా విద్యార్థులకు యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలి దీనివలన జరిగే వ్యసనాలు మరియు విద్యార్థులకు తెలియజేశారు మరియు మేర యువ భారత్ కో ఆర్డినేటర్ రాము మాట్లాడుతూ వ్యసనం అనేది ఒక వ్యాధి మాత్రమే నైతిక వైఫల్యం కాదు అని నివారణ దీనికి అత్యంత శక్తి అన్నారు మరియు మాసం



లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ డ్రగ్స్ వలన అయ్యే వ్యాసనల కలిగే నష్టాలు తెలిపారు ఈ డ్రగ్స్ వలన మనసు మరియు మానసిక ఆరోగ్యం దెబ్బ తింటుంది అని విద్యా కెరీర్స్ నాశనం అవుతుంది అలాగే శరీరం జీవితం పోతుంది అని తెలిపారు మరియు స్పోర్స్ ఐకాన్ జ్యోతి మాట్లాడుతూ శారీరం కి ఆటలు ముఖ్యం అని ప్రతి ఒక్కరూ ఈ మాదక ద్రవ్య అలవాటు కి దూరం ఉండి ఆటలకు దగ్గర కావాలి అని తెలిపారు అలాగే ఆటలో ముందు స్థానం లో ఉండాలి అని కోరారు ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమశీ చేసినందుకు మరియు పిల్లలకు ర్రూ రూపం లో వివరించినందుకు కృతజ్ఞతలు మరియు విద్యార్థులు అందరూ ఈ మాదక ద్రవ్యాల జోలికి వెళ్లదు అని అలాగే కష్టపడి చదివి తల్లితండ్రులకు మరియు పాఠశాల కి మంచి పేరు తేవాలి కోరారు అనంతరం విద్యార్థులు చేత మాదకద్రవ్య నిర్మూలన ప్రతిజ్ఞ చేర్పించారు అలాగే సంతకాల సేకరణ చేశారు ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ మరియు ఉపాధ్యాయ బృందం దత్తు మరియు మేరా యువ భారత్ వాలింటర్ రాధిక ,విద్యార్థులు పాల్గొన్నారు

'రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత'



మందమర్రి/రామకృష్ణాపూర్,నవంబర్ 26 (విజన్ ఆంధ్ర) : రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యతగా తీసుకుంటూ ముందుకు సాగాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. గురువారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించారు. ఉద్యోగులతో కలిసి రాజ్యాంగ పీఠిక (ప్రతిజ్ఞ) చేశారు. అలాగే రామకృష్ణాపూర్ భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సి.హెచ్.పి ఎదురుగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూల మాలలు వేసి ప్రతిజ్ఞ చేశారు.

అర్జుని ఎంపీపీఎస్ పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



గాదిగూడ, నవంబర్ 26(విజన్ ఆంధ్ర) :ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలంలోని అర్జుని ఎంపీపీఎస్ పాఠశాలలో గురువారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెస్రం శేఖర్ బాబు,ఉపాధ్యాయురాలు జ్యోతి,విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.విద్యార్థులచే భారత రాజ్యాంగ పీఠికను చదివించి భారతదేశంలో రాజ్యాంగం ఆవశ్యకతను వివరించారు.ప్రతి ఒక్క విద్యార్థి బాల్య దశ నుండే భారత రాజ్యాంగ మూలాలను తెలుసుకోవాలని సూచించారు.

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కి సన్మానం

గాదిగూడ,నవంబర్26(విజన్ ఆంధ్ర):గాదిగూడ మండల ఇంచార్జీ నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన బాణావత్ ఈశ్వర్ ను మాడావి తనాజీ, పర్చకి రేణుక హనుమంత్ రావ్, హేరేకుంరా బాగుబాయి జాకు,గేడం అమృత్ రావ్, స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలు సహకారం పోలీస్ శాఖ కు పూర్తి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.



జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 26 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో గురువారం రోజున ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు మరియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆరె కిశోర్ పాల్గొని నియోజకవర్గం నాయకులులతో పట్టణంలో రాజ్యాంగ రక్షణ భారత రాజ్యాంగం వర్ధిల్లాలని దాని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నినాదిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడుతూ ఈ దేశ స్వతంత్రం అనంతరం అనేక మతాలు, వర్గాలు, కులాలుగా ఉన్న భారత జాతిని ఏకం చేసి నడిపించుటకు రాజ్యాంగం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలోని కోట్లాది అట్టడుగు దళిత,బహుజన వర్గాల కోసం ఈ దేశ అత్యున్నత రాజ్యాంగాన్ని రచించి కమిటీకి అందించగా 1949 నవంబర్ 26 వ రోజు ఆమోదించుకోవడంజరిగిందన్నారు. రాజ్యాంగ హక్కులు కల్పించే కేంద్ర ప్రభుత్వాశీ ప్రతిక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తూ రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని తేవాలని ప్రయత్నిస్తున్నారని కాబట్టి ఈ దేశంలో



ఉన్న ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అందరూ సంఘటితమై భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే క్రమంలో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహా నాడు నాయకులు జాల శ్రీనివాస్,దుండ్ర నుమన్, నుంకే రవేష్,నోముల బాలయ్య,డ్యాగాల సతీష్,సావుల రమేష్, సుంకే సంపత్,గద్ద శ్రీనివాస్,డ్యాగాల మహేందర్, జాల రాజు, భోజ అనిల్, మేదిని ఆంజనేయులు సుంకే కుమార్,జాల సాయి,పున్న సాయి శివ,సుంకే కుమార్,నాలువల ఆనంద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

- అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సూపరింటెండెంట్ అనిల్

ముధోల్, నవంబర్ 26: విజన్ ఆంధ్ర : ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ అనిల్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి గొప్ప విలువలను అందించిందని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవడంతో పాటు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను గుర్తించి నడుచుకోవాలని సూచించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కూడా రాజ్యాంగ స్ఫూర్తిలో భాగమని, ప్రతి ఒక్కరికీ సమానంగా వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.



ప్రజాసేవలో రాజ్యాంగ విలువలను పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ దేవేందర్ టీబీ సూపర్వైజర్ లాలయ్య. ల్యాబ్ టెక్నీషియన్. పాల్గొని రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ప్రజాసేవకు అంకితమవుతామని ప్రతిజ్ఞ చేశారు.

ఎల్ నినో వల్ల తాగు నీరు, పశుసంపద పై ప్రభావం - అదనపు కలెక్టర్ నగేష్

మెదక్, నవంబర్ 26:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వ్యవసాయం, తాగునీరు, పశుసంపదపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో సూచించడం జరిగింది.

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి రైతాంగానికి, ప్రజలకు తీవ్ర సమస్య వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మంచినీటిని పొదుపుగా వినియోగించాలని, నల్లాల ద్వారా నీటిని వృథా చేయరాదని సూచించారు. మురుగునీరు వృథాగా పోకుండా ఇంకుడు గుంతలు నిర్మించుకొని, వాటి ద్వారా నీటిని భూమిలోకి ఇంకించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలమట్టాలు మరింత పడిపోయి బోరుబావులపై ప్రభావం పడుతుందని తెలిపారు. వరి పంట సాగు చేయొద్దను,తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు,ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఆదేశించారు.సింగూరు సహా ఇతర రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగ్గి తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. సాగునీటి అవసరాలకు విద్యుత్ వినియోగం పెరగడంతో విద్యుత్ సరఫరాపైనా ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని వివరించారు. మేత, నీటి కొరత కారణంగా పశువుల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. రైతులు ఫామ్ ఆయిల్



సాగును ప్రోత్సహించాలని, 25 ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు చేసే రైతులకు సోలార్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. రైతులు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. పశుసంపద సంక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ గారు, ఎంపీఓ మహమ్మద్ మొజామ్ హుస్సేన్,మండల వ్యవసాయ అధికారిణి దీపిక,సర్పంచ్ చంద్రకళ,ఉపసర్పంచ్ రవి, ఉద్యానవన విస్తరణ అధికారి గోవింద్,పంచాయతీ కార్యదర్శి , టీఏ, వెటర్నరీ అధికారి అంజనేయులు, అంగన్వాడీ టీచర్ , ఆశా కార్యకర్త,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



కుకునూరుపల్లి , నవంబర్ 26, విజన్ ఆంధ్ర: కొండపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ఆధ్వర్యంలో గురువారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ చరిత్ర, ప్రాథమిక హక్కులు, విధులు, అంబేద్కర్ సేవలను విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగ పీఠికను సామూహికంగా చదివి ప్రతిజ్ఞ చేశారు. పోస్టర్ మేకింగ్, డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు అశోక్ ఆవారి, విజయలక్ష్మి, షాబీర్ హుస్సేన్, బాలకిషన్, స్వప్న పాల్గొన్నారు.

అర్హులైన చేనేత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ హైద్రాబాద్‌కు తరలి వెళ్లిన పాపన్నపేట పద్మశాలి సంఘం నాయకులు



పాపన్నపేట, నవంబర్ 23(విజన్ ఆంధ్ర): రాష్ట్రంలోని 50సం.లు పై బడిన చేనేత అర్హులైన చేనేత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం రోజు రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ తో కలిసి హైద్రాబాద్ లోని నాంపల్లి చేనేత భవన్ కు తరలి వెళ్లిన పాపన్నపేట మండల చేనేత సహకార సంఘం చైర్మన్ కొడపాక విట్టల్ ఆధ్వర్యంలో చేనేత భవన్ లో కమిషన్ దూడ వెంకట రమణ, ఏడిఈ కి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో పాపన్నపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వళ్ళందేశి శ్రీనివాస్, పద్మశాలి సంఘం డైరెక్టర్ దాసరి యాదయ్య, పల్లె సంగమేశ్వర,పోల శ్రీనివాస్ తో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన పద్మశాలి సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్‌కు ఘన నివాళులు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 27:భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 26న ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజీఆర్ నగర్ అంబేద్కర్ సెంటర్ వద్ద డివిజన్ అధ్యక్షులు చిన్నగాలోల రాజు ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆశా నగర్ సురేష్ మాట్లాడుతూ.. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిందని, 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని తెలిపారు. నేడు బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు, రిజర్వేషన్లకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగమే పునాది అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు గువ్వల శివరామకృష్ణ, హరీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయి కమల్, కార్యదర్శి మునిషా, కోశాధికారి మధు, బీజేపీఎం అధ్యక్షులు రంగ ప్రకాష్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ప్రీతం



కౌర్, ప్రధాన కార్యదర్శి జి. దుర్గాభవాని, కార్యదర్శి స్వర్ణలత, ఓబీసీ మోర్చా అధ్యక్షులు సంతోష్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎస్.కె. చాంద్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లకు తూట్లు పొడవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది

- డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 27:భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లను నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విమర్శించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ టెంపుల్ బస్‌స్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సంవిధాన్ రక్షక్ మార్చ్'లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు నిర్వహించిన భారీ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో రాష్ట్ర మంత్రి డా. వాకిటి శ్రీహరి ముదిరాజ్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ.. భారత ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే పునాది అని, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, ఐక్యత వంటి గొప్ప విలువలను ప్రతి పౌరుడికి అందించిన మహోన్నత గ్రంథం భారత రాజ్యాంగమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటంతో



పాటు ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రజల హక్కులకు రక్షణ కవచమైన రాజ్యాంగాన్ని బలహీనపరిచే శక్తులపై పోరాడాలని, ఓటు హక్కును కాపాడుతూ రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను నిలబెట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను వ్యతిరేకిస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ వాడవాడలా సంవిధాన్ రక్షక్ మార్చ్ నిర్వహిస్తోందని తెలిపారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బి-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ మాజీ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, ఫణికుమార్, జహంగీర్, శ్రీకాంత్ ముదిరాజ్, మణికంఠ, బచ్చు మల్లి, సరోజ, లక్ష్మితో పాటు పలువురు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మల్లన్న సేవలో రెండు దశాబ్దాలు.. చివరకు అనారోగ్యంతో ఉద్యోగి మృతి

- భర్తను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో భార్య, ఇద్దరు చిన్నారులు

కొమురవెల్లి నవంబర్ 26(విజన్ ఆంధ్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో సుమారు రెండు దశాబ్దాలుగా తాత్కాలిక ఉద్యోగిగా సేవలందించిన ఉద్యోగి అనారోగ్యంతో మృతి చెందాడు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన దొమ్మాట సురేష్ (43), తండ్రి చంద్రయ్య, గత 20 సంవత్సరాలుగా శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో తాత్కాలిక ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ సేవలందించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నెల రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఇటీవల స్వగృహంలో తుదిశ్వాస విడిచారు.మృతుడు సురేష్‌కు భార్య అంజలి (36), కుమారుడు చరణ్ (14), కుమార్తె సాహితి (11) ఉన్నారు. కుటుంబానికి ఆయనే ప్రధాన ఆధారం. భర్త వైద్య చికిత్స కోసం అప్పులు చేసి ఆసుపత్రుల చుట్టూ తిరిగామని, అయినప్పటికీ ఆయనను కాపాడుకోలేకపోయానని భార్య అంజలి ఆవేదన వ్యక్తం చేశారు.

నా పిల్లల భవిష్యత్తును ఎవరు చూసుకుంటారు?

తన భర్త మరణంతో కుటుంబ పోషణ, ఇద్దరు పిల్లల చదువులు, వారి భవిష్యత్తు భారమంతా తనపై పడిందని అంజలి కన్నీటిపర్యంతమయ్యారు. ఇప్పటికే వైద్య చికిత్స కోసం చేసిన అప్పులతో ఆర్థికంగా చితికిపోయామని, ఇప్పుడు కుటుంబాన్ని ఎలా నడిపించాలో తెలియని దుస్థితిలో ఉన్నానని వాపోయారు.సుమారు



20 సంవత్సరాల పాటు మల్లన్న ఆలయంలో సేవలందించిన తన భర్త కుటుంబానికి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని, దేవాదాయ ధర్మాదాయ శాఖను ఆమె వేడుకున్నారు. సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్, కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో. ప్రత్యేక చొరవ తీసుకుని తమ కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.



లీ సర్వే పనులు గడువులోగా పూర్తి చేయాలి

– పెండింగ్ రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి...

– జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

బెల్లంపల్లి నవంబర్ 26 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో చేపడుతున్న భూముల రీ సర్వే పనులను ఖచ్చితత్వంతో, వేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అధికారులను ఆదేశించారు. గురువారం బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొని, సిబ్బందితో కలిసి రాజ్యాంగ పీఠికను పఠించారు.

అనంతరం రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. భూ భారతి పాత, కొత్త పెండింగ్ కేసులు, జీఓ 59, 76 కింద క్రమబద్ధీకరణ దరఖాస్తులు, మీ సేవ ధ్రువపత్రాలు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై ఆరా తీశారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

అనంతరం బూదఖుర్ద్ గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, తహసిల్దార్ కృష్ణ, గ్రామ సర్పంచ్‌తో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సర్వే పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

కార్యక్రమంలో సర్వేయర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై నిరసన

- మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట ఎస్‌కేఎం ఆందోళన..

- సమగ్ర రుణమాఫీ, ఎంఎస్‌పీ చట్టానికి డిమాండ్

మంచిర్యాల(క్రైమ్), నవంబర్ 26: కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి కొండు బానేష్, (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు లాల్ కుమార్ మాట్లాడుతూ.. 12 ఏళ్ల బీజేపీ పాలనలో స్వామినాథన్ సిఫార్సులు, ఆదాయం రెట్టింపు హామీలను విస్మరించారన్నారు. 383 రోజుల పోరాటం, 736 మంది అమరత్వంతో రద్దయిన చట్టాల స్థానంలో నూతన మార్కెట్ చట్టం, 2025 విద్యుత్, విత్తన బిల్లులు, విదేశీ వాణిజ్య ఒప్పందాలతో వ్యవసాయాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. ఎల్ నినోతో 365 మండలాల్లో కరువు ఏర్పడిందని, ఖరీఫ్ నష్టాలు, రబీ క్రాప్ హాలిడేతో రైతులు అప్పులపాలయ్యారని తెలిపారు.

సీ2+50 శాతం ప్రకారం ఎంఎస్‌పీ గ్యారంటీ చట్టం, సమగ్ర రుణమాఫీతో పాటు కొత్త రుణాలు, విత్తనాలు, ఎరువులు అందించాలన్నారు. కరువు సహాయక చర్యలు చేపట్టి వరికి రూ.30 వేలు, పత్తి, కంది, పెసర, సోయాబీన్ పంటలకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలని కోరారు. విద్యుత్ ప్రైవేటీకరణ, 2025



విద్యుత్ బిల్లు, స్మార్ట్ మీటర్లు రద్దు చేసి 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని, కార్పొరేట్లకు భూకేటాయింపులు ఆపి నిర్వాసితులను ఆదుకోవాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద 200 రోజుల పని, రూ.700 కూలీ, వృద్ధ రైతులకు రూ.10 వేల పెన్షన్, బీమా, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, లఖింపూర్ ఖేరీ బాధితులకు న్యాయం చేసి, విదేశీ వాణిజ్య ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగర్ల శంకర్, జిల్లా కార్యదర్శి బోడంకి చందు, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు మేకల రాజేశం, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి రత్నం తిరుపతి, కౌలు రైతుల రాష్ట్ర కౌన్సిల్ నాయకులు నరాల ప్రహ్లాద్, మల్లన్న, శ్రీనివాస్, ప్రభాకర్, తిరుపతి, కమ్మరి చంద్రయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు

తిమ్మంపేటలో RTC బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి!

మంగపేట నవంబర్ 26 విజన్ ఆంధ్ర : పరిసర గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి అధికారులు వెంటనే స్పందించాలి.

మంగపేట మండల పరిధిలోని తిమ్మంపేటలో అధికారిక ¬జ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ తిమ్మంపేట మరియు పరిసర గ్రామాల ప్రజలు మణుగూరు RTC డిపో మేనేజర్ గారికి వినతిపత్రం అందజేశారు. తిమ్మంపేటతో పాటు బాలన్నగూడెం, నీలాద్రిపేట, అబ్బాయిగూడెం, కొత్తపేట, బుచ్చంపేట తదితర గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణ అవసరాల కోసం ¬జ బస్సులపై ఆధారపడుతున్నారు. అయితే తిమ్మంపేటలో అధికారిక బస్ స్టాప్ లేకపోవడంతో ¬జ బస్సులు అక్కడ ఆగకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, వైద్య సేవల కోసం ప్రయాణించే వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు మరియు సాధారణ ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు ఎక్కేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో సమయం, డబ్బు వృథా అవుతున్నాయి. తిమ్మంపేట పరిసర గ్రామాలకు అనుసంధాన కేంద్రంగా ఉన్నప్పటికీ, కనీస ప్రజా రవాణా సౌకర్యం అందుబాటులో లేకపోవడం విచారకరం. ప్రజా రవాణా అనేది విలాసం కాదు..



ప్రతి పౌరుడి ప్రాథమిక అవసరం. ఈ సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు స్పందించి తిమ్మంపేటలో అధికారిక ¬జ బస్ స్టాప్ మంజూరు చేయడంతో పాటు, అక్కడ బస్సులు ఆగేలా తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ప్రజల ఇబ్బందులను అధికారులు సానుకూలంగా పరిగణించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని మంగపేట మండల యువత కోరారు. ఈ కార్యక్రమంలో: బూర అక్షిత్, శ్రీహరి, రాజేష్, ప్రదీప్ పూజారి తదితరులు పాల్గొన్నారు

మండల స్థాయిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ పోటీలు

-విజేతలకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేత

పాపన్నపేట, నవంబర్ 26, విజన్ ఆంధ్ర : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో, మంజీర విద్యా కళావేదిక సౌజన్యంతో విద్యార్థులకు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఇంగ్లీష్ చదవడం, రాయడం పోటీలు నిర్వహించగా, 6, 7వ తరగతుల విద్యార్థులకు 'ఎల్ నినో ప్రభావం', 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 'భారత రాజ్యాంగ గొప్పతనం' అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంజీర విద్యా కళావేదిక ప్రతినిధులు నవీన్, రాజశేఖర్, సురేష్, శివకుమార్‌తో పాటు ఉపాధ్యాయులు నాగరాజు, అంజాగౌడ్, చంద్రకాంత్, సాయి సిరి, విశ్వనాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. విజేతల వివరాలు

ప్రాథమిక స్థాయి -- ఇంగ్లీష్ చదవడం పోటీ



1. ప్రథమ స్థానం -- ఎం. సహస్ర, పొడిచన్‌పల్లి
2. ద్వితీయ స్థానం -- అఫియా, కుర్తివాడ
3. తృతీయ స్థానం -- కె. యోగి నందన్, జయపురం
4. నాలుగో స్థానం -- కె. శ్రీహిత, కొంపల్లి
5. ఐదో స్థానం -- రిమిష, ఆర్కెల

ప్రాథమిక స్థాయి -- ఇంగ్లీష్ రాయడం పోటీ

1. ప్రథమ స్థానం -- మణి వర్షిత్, యూపీఎస్ ఎల్లాపూర్
2. ద్వితీయ స్థానం -- సంతోష్, కొంపల్లి
3. తృతీయ స్థానం -- పి. శ్రవణ్, డాక్యతాండ
4. నాలుగో స్థానం -- కె. శ్రావ్య, శానాయిపల్లి
5. ఐదో స్థానం -- మదీన, అన్నారం

ప్రాథమికోన్నత స్థాయి -- ఉపన్యాస పోటీ

1. ప్రథమ స్థానం -- అధిభా, యూసుఫ్‌పేట
2. ద్వితీయ స్థానం -- రోషిణి, బాచారం
3. తృతీయ స్థానం -- దుర్గాభవాని, ఆర్కెల
4. ప్రోత్సాహక బహుమతి -- వర్షిత, అబ్జాపూర్

ఉన్నత స్థాయి -- వ్యాసరచన పోటీ

1. ప్రథమ స్థానం -- సమ్రీన్, యూసుఫ్‌పేట
2. ద్వితీయ స్థానం -- జష్ణ, ఎలెందర్, నాగ్సాన్‌పల్లి
3. తృతీయ స్థానం -- రజిత, అన్నారం

విజేతలందరికీ నిర్వాహకులు అభినందనలు తెలియజేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన గండ్ర జ్యోతి..



భూపాలపల్లి రేగొండ, నవంబర్ 26 (విజన్ ఆంధ్ర న్యూస్)భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొన్నారు.

చిట్యాల మండలం,ఏలేటి రామయ్య పల్లి గ్రామ వాస్తవ్యులు గొరై విజయలక్ష్మి – రాజయ్య యాదవ్ కుమారుడి వివాహ వేడుకల్లో, గోపాలపురం గ్రామ వాస్తవ్యులు మూల రజిత – శ్రీనివాస్ గౌడ్ గార్ల కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వధించారు.

అనంతరం రేగొండ మండలం, తిరుమలగిరి గ్రామ వాస్తవ్యులు కుక్కల స్వప్న – సాగర్ ముదిరాజ్ కుమార్తె వివాహ వేడుకల్లో, రూపిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పంచగిరి– సంధ్య బాబురావు కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన దంపతులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రజలు పాల్గొన్నారు.

రామన్నగూడెం తండాలో రైతులకు అవగాహన సదస్సు..

ఖేతీ బచావో అభియాన్ తో పాటు రాజ్యాంగ దినోత్సవం..



భూపాలపల్లి రేగొండ, నవంబర్ 26,(విజన్ ఆంధ్ర న్యూస్)రేగొండ మండలం రామన్నగూడెం తండాలో పి.వి. నరసింహారావు తెలంగాణ రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు వారు 'ఖేతీ బచావో అభియాన్' కార్యక్రమాన్ని గురువారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్. అరుణ్ జ్యోతి, సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి మాట్లాడుతూ, వ్యవసాయం, పశుపోషణ, చేపల పెంపకం, ఆహార భద్రతపై రైతులకు, మహిళలకు కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అదే రోజు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. రాజ్యాంగం ద్వారా స్త్రీలకు లభించిన హక్కులపై అవగాహన కల్పించారు. డాక్టర్ సి.హెచ్. సౌమ్య, వ్యవసాయ శాస్త్రవేత్త మాట్లాడుతూ, ప్రస్తుత సమయంలో పప్పు దినుసులు, నూనె గింజల పంటలలో తీసుకోవాల్సిన యాజ మాన్య, సాగు పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, సస్యరక్షణ శాస్త్రవేత్త, డాక్టర్ టి. విజయభాస్కర్, డాక్టర్ జె. సాయి కిరణ్, పశువైద్య శాస్త్రవేత్తలు, డాక్టర్ జి. గణేష్, మత్స్య శాస్త్రవేత్త, సర్పంచ్ బాబు నాయక్, గ్రామ రైతులు, యువకులు పాల్గొన్నారు.

జాలిగామలో సంక్షేమ పథకాల పండుగ..

- లబ్ధిదారులకు ఇళ్లు, పెన్షన్లు, బీమా పత్రాల అందజేత

- రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ

- ఇందిరమ్మ బీమాపై సర్పంచ్ సూచన



గజ్వేల్ నియోజకవర్గం, 26 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తాళ్ళ సునీత ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఆరుగురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు, కొత్తగా మంజూరైన ఆసరా/సామాజిక పెన్షన్లు, మరియు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పత్రాలను అందజేశారు. అలాగే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాళ్ళ సునీత ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి అర్హులైన లబ్ధిదారుడు తప్పనిసరిగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి దరఖాస్తు చేసుకొని, కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన గ్రామ ప్రజలందరికీ సకాలంలో అందుబాటులో ఉంచేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకుని ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జాలిగామ గ్రామాన్ని సిద్దిపేట జిల్లాలోనే ఆదర్శవంతమైన అభివృద్ధి పథంలో నడిపించేందుకు పాలకవర్గానికి గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

మంజీరా కాన్సెప్ట్ స్కూల్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి

- విద్యార్థుల 'మాక్ కౌన్సిల్' అభినందనీయం

- వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కర్ పద్మాబాయ్ నర్సింగరావు



గజ్వేల్, 26 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మంజీరా కాన్సెప్ట్ స్కూల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులచే నిర్వహించిన 'మాక్ మున్సిపల్ కౌన్సిల్' సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కర్ పద్మాబాయ్ నర్సింగరావు, 14వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, మరియు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, వార్డు కౌన్సిలర్లుగా వ్యవహరిస్తూ పట్టణంలోని పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, రహదారుల మరమ్మతులు తదితర ప్రజా సమస్యలపై చర్చించిన తీరు అతిథులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు రాజ్యాంగ విలువలు, స్థానిక సంస్థల పనితీరుపై అవగాహన కల్పించడం చాలా గొప్ప విషయం. నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్లుగా, ప్రజా సమస్యల పరిష్కారంలో విద్యార్థులు చూపిన పరిణతి అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలు వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు మంజీరా కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం హర్షణీయం. భవిష్యత్తులో వీరి నుండే మంచి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తయారు కావాలని ఆకాంక్షిస్తున్నాను. అనంతరం మాక్ కౌన్సిల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్య సంస్థలు, మంజీరా స్కూల్ కరస్పాండెంట్ అంబదాస్, పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

'అడ్డొస్తే జేసీబీలతో తొక్కిస్తాం'

జెన్‌కో అధికారుల బరితెగింపు బెదిరింపులు!

- తాడిచర్ల ఓసీపీ నిర్వాసితుల ఆగ్రహం.. పనులను అడ్డుకున్న బాధితులు

- 2,265 ఇళ్ల నుంచి 847 కుటుంబాలకే అర్హత.. జాబితా సవరించాలని డిమాండ్

మల్హర్ 26 (విజన్ ఆంధ్ర): తాడిచర్ల ఓసీపీ పనులకు అడ్డొస్తే జేసీబీలతో తొక్కిస్తామని, చంపిన తర్వాత నష్టపరిహారం ఇస్తామని జెన్‌కో అధికారులు బెదిరించినట్లు నిర్వాసితులు ఆరోపించారు. తప్పుల తడకగా రూపొందించిన ఆర్‌అండ్‌ఆర్ జాబితాను సవరించి స్థానిక గృహాలన్నింటినీ చేర్చే వరకు పనులు సాగనివ్వబోమని స్పష్టం చేశారు. గురువారం భారీ యంత్రాలతో పనులు చేపట్టేందుకు వచ్చిన అధికారులను నిర్వాసితులు అడ్డుకున్నారు.

2,265 ఇళ్ల నుంచి 847 కుటుంబాలకే అర్హత

తాడిచర్ల ఓసీపీ 500 మీటర్ల డేంజర్ జోన్ పరిధిలో గృహాల సేకరణకు 2022 డిసెంబరులో ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేశారు. తొలుత 2,265 గృహాలను గుర్తించిన అధికారులు, అనంతరం సామాజిక-ఆర్థిక సర్వే తర్వాత ఆర్‌అండ్‌ఆర్ అర్హుల సంఖ్యను 847 కుటుంబాలకు పరిమితం చేశారని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందలాది స్థానిక గృహాలను జాబితా నుంచి తొలగించడం అన్యాయమని మండిపడ్డారు.

డిక్లరేషన్‌లో అన్ని ఇళ్లను చేర్చాలి

ఈ నెల 23న నిర్వహించిన గ్రామసభలో తప్పిపోయిన గృహాలపై ప్రశ్నించినా సరైన సమాధానం రాలేదని బాధితులు తెలిపారు. దరఖాస్తుల పరిశీలన పూర్తికాకముందే పనులు చేపట్టేందుకు రావడంతో అడ్డుకున్నామని పేర్కొన్నారు. డిక్లరేషన్‌లో అన్ని ఇళ్లను చేర్చి పరిహారం అందించాలని, కటాఫ్ తేదీని 2026 మార్చి వరకు పొడిగించాలని, 2019కు ముందు వివాహమైన ఆడపిల్లలను అర్హులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. పునరావాస కాలనీలో మౌలిక వసతులతో ప్లాట్లు ఇవ్వాలని లేదా రెండు గుంటలకు రూ. 20 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు. తమకు న్యాయం జరిగే వరకు పనులు సాగనివ్వబోమని నిర్వాసితులు హెచ్చరించారు.

'మీ ప్రమాణం' యాప్ సమస్యలపై డీఎంహెచ్ఓకు వినతిపత్రం

సిద్దిపేట జిల్లా, 26 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఫీల్డ్ స్టాఫ్‌కు 'మీ ప్రమాణం' యాప్ ద్వారా ఎదురవుతున్న సాంకేతిక, హాజరు ఇబ్బందులపై వెసులుబాటు కల్పించాలని కోరుతూ జిల్లా పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కల్వ చక్రధర్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్. ధనరాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని సూపర్వైజర్ క్యాడర్ ఫీల్డ్ స్టాఫ్‌కు పిహెచ్‌సి పరిధిలో యాక్సెస్ ఇవ్వాలన్నారు. డే డ్యూటీ తర్వాత అదే రోజు నైట్ డ్యూటీ చేసిన వారికి మరుసటి రోజు ఉండే 'స్పెషల్ ఆఫ్' కోసం యాప్‌లో ప్రత్యేక ఆప్షన్ కల్పించాలన్నారు. అన్ని రకాల సెలవులను ఆమోదించే బాధ్యతను సంబంధిత డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్లకు అప్పగించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో నెలలో ఒకటి లేదా రెండు సార్లు గంట, రెండు గంటల ముందుగా వెళ్లేందుకు 'ఎమర్జెన్సీ అవుట్' ఆప్షన్ ఇవ్వాలన్నారు. సమావేశాలు, ఇతర అధికారిక పనుల నిమిత్తం



డీఎంహెచ్ఓ కార్యాలయానికి లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడి నుంచే లాగ్-అవుట్ అయ్యే వెసులుబాటు కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ కవరేజ్ లేని చోట హాజరు నమోదుకు మినహాయింపు/ప్రత్యామ్నాయ అవకాశం ఇవ్వాలన్నారు.

డీఎంహెచ్ఓ సానుకూల స్పందన:

ఈ వినతిపత్రంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్. ధనరాజ్ సానుకూలంగా స్పందించారు. జిల్లా స్థాయిలో పరిష్కరించగల అంశాలను తక్షణమే అమలు చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన విధానపరమైన అంశాలను యూనియన్ లెటర్ ప్యాడ్ రిప్రజెంటేషన్‌తో పాటు తన కవరింగ్ లెటర్ జతచేసి ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ లకు పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కల్వ చక్రధర్, ప్రధాన కార్యదర్శి పుల్లగుల్ల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ భూంపల్లి రాజు, మహిళా వింగ్ అధ్యక్షురాలు కల్వశోభా, వైస్ ప్రెసిడెంట్ నాగేందర్ రెడ్డి యూనియన్ సలహాదారు గూడూరి స్వామి, యూనియన్ జిల్లా నాయకులు మాధవి, సంతోష్ రెడ్డి, సుజాత, రాణి, శోభ, సాయమ్మ పాల్గొన్నారు.

మున్నూరుకాపు ముద్దుబిడ్డలకు ఘన సన్మానం

జన్నారం, నవంబర్ 26 (విజన్ ఆంధ్ర) : మున్నూరుకాపు ముద్దు బిడ్డలైన మేడ మురళీధర్, కస్తూరి శ్రీకాంత్ లను పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంచిర్యాల జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా ఎంపికైన జన్నారం మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన మేడ మురళీధర్‌ను, అదేవిధంగా విద్యావ్యవస్థకు సంబంధించిన పలు అధ్యయనాల నిమిత్తం వియత్నాం దేశానికి వెళ్లి వచ్చిన పోనకల్ గ్రామవాసి అయిన కస్తూరి శ్రీకాంత్‌లను గురువారం రోజున మండలకేంద్రంలో మున్నూరుకాపు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, మున్నూరుకాపు సమాజానికి చెందిన వారు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగడం గర్వకారణమని, వారి విజయాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ గౌరవ అధ్యక్షులు కస్తూరి భూమన్న, అధ్యక్షులు లెక్కల మల్లయ్య, పొనకల్ ఉపసర్పంచ్ అప్పల జలపతి, సంఘ బాధ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మిర్జాపూర్ గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- మీర్జాపూర్ గ్రామ సర్పంచ్ వేల్పుల సంపత్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 26 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల జీవిత బీమా వర్తింపు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేల్పుల సంపత్ మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినప్పుడు ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిచడం కోసం ఇట్టి పథకాన్ని రాష్ట్రంలో ప్రధాని మాజీ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రులు,స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ల చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవితా బీమా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం వర్తిస్తుందన్నారు. రాష్ట్ర కాగ్రెస్ ప్రభత్వం ప్రజా సంక్షేమం కొసం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అభివృద్ధి పనులు చెస్తుందన్నారు. గురువారం రోజున గ్రామంలో వంద కుటుంబాలకు ఆన్లైన్లో నమోదు చేయడం



జరిగిందన్నారు. ఇట్టి అవకాశాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకొని ఆవ్లైన్ లో నమోదు చేసుకోవాలని కోరారు. ఇట్టికార్యక్రమంలో కార్యదర్శి వి.ప్రసాద్, ఉపసర్పంచ్ చరణ్,పాలకవర్గ సభ్యులు .పి.రాజు, తిరపతి, శ్రీశేలం, క్రమ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి వినతి

దౌల్తాబాద్,నవంబర్ 26(విజన్ ఆంధ్ర) : మండలంలోని వివిధ గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి కోరారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల మీదుగా కొత్త బస్సు సర్వీసులు ప్రారంభించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిత్యం విద్య, వైద్యం, వ్యాపార, ఉద్యోగ అవసరాల కోసం పట్టణాలకు రాకపోకలు సాగిస్తున్నారని, సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు ప్రైవేటు వాహనాలపై ఆధారపడాల్సి వస్తోందని వివరించారు. గ్రామీణ



ప్రాంతాలకు ప్రజా రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కింది మార్గాల్లో బస్సు సర్వీసులు ప్రారంభించాలని కోరారు. దుబ్బాక నుంచి తిరుమలాపూర్ మీదుగా సికింద్రాబాద్ వరకు. సిద్దిపేట నుంచి తొగుట మీదుగా చేగుంట వరకు. దుబ్బాక నుంచి కోనాపూర్ మీదుగా తూప్రాన్ వరకు, గజ్వేల్ నుంచి మాచిన్ పల్లి మీదుగా తూప్రాన్ వరకు. ఈ మార్గాల్లో బస్సులు నడిపితే ఆయా గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, విద్యార్థులు సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకోవడంతో పాటు ఉద్యోగులు, రైతులు, వ్యాపారులకు ప్రయాణ ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని ఆర్టీసీ అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా బస్సు సర్వీసులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మాచిన్ పల్లి సర్పంచ్ బొక్కల నాగరాజు, శేరిపల్లి బంధారం సర్పంచ్ పెరుమాండ్ల నర్సింలు, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగ పీఠికను చదివిన విద్యార్థులు

గాదిగూడ, నవంబర్ 26(విజన్ ఆంధ్ర): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాదిగూడ మండలంలోని అర్జున్ని ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో గురువారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రార్థనా సమయంలో విద్యార్థులతో భారత రాజ్యాంగ పీఠికను సామూహికంగా చదివించారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలు, ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి అంశాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చిన్ననాటి నుంచే రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. దేశ పౌరులుగా హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెస్రం శేఖర్ బాబు, ఉపాధ్యాయురాలు జాదవ్ జ్యోతి, సిబ్బంది సంగీత (స్వీపర్), విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యంగా దినోత్సవం



దండేపల్లి 26నవంబర్ (విజన్ ఆంధ్ర) : భారత రాజ్యంగా దినోత్సవాన్ని పురస్కరించుకొని దండేపల్లి మండలం లోని తాళ్ళపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో రాజ్యంగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి మాట్లాడుతూ అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తి దాయమన్నారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ ను గ్రామస్థులతో చేయించారు ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వరూప, నాయకులు మాడ దయాకర్,దార శ్రీనివాస్, సాదిక్, మహేష్, పోచయ్య, ఆదర్శ్ అంగన్వాడీ టీచర్లు పద్మ,పుష్పలత ఆశావర్కర్లు సుగుణ, యశోద, సుగుణ డీలర్ విమల తదితరులు పాల్గొన్నారు.

జాతర విజయవంతానికి పోలీసుల నిరంతర నిఘా..

- గణపురం సిఐ కరుణాకర్ రావు పర్యవేక్షణలో పోలీసుల పహారా..

రేగొండ, నవంబర్ 26 (విజన్ ఆంధ్ర న్యూస్) భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి శివారు ఎత్తైన గుట్టల్లో బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలకు పోలీసుల భారీ బందోబస్తు మధ్యన ప్రశాంతంగా జరుగుతున్నాయి. ఈనెల 23 నుంచి 27 వరకు జరిగే బుగులోని జాతరకు డి.ఎస్.పి సంపత్ రావు సూచన మేరకు ఘనపురం సిఐ కరుణాకర్ రావు ఆధ్వర్యంలో జాతర విజయవంతానికి జాతరలో నే ఉంటూ పర్యవేక్షిస్తున్నారు. జాతర విజయవంతానికి 12 మంది ఎస్ఐలతో పాటు 170 మంది పోలీసులతో నిరంతరం జాతరలో గస్తీ నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిఐ ఆధ్వర్యంలో పోలీస్ పహారా లో జాతర బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. కొండపైకి ఎక్కి మొక్కులు చెల్లించుకునేలా భక్తులకు పోలీసులు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ తొక్కిసలు జరగకుండా చర్యలు చేపట్టారు. జాతర విజయవంతానికి పోలీసుల కృషి పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ మొక్కలు చెల్లించుకుంటున్నారు. జాతర పర్యవేక్షణలో సిఐ కరుణాకర్ రావు తో పాటు రేగొండ గోరికొత్తపల్లి ఎస్సైలు డి సుధాకర్, త్రిలోక్ నాథ్



రెడ్డి, హేమ తదితర ఎస్ఐలతో పాటు పోలీస్ సిబ్బంది జాతర పర్యవేక్షణలో నిమగ్నమై ఉన్నారు. జాతర లో పోలీసుల పాటు వైద్య శిబిరం, పారిశుద్ధ్యం, మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా నిరంతరం ఎంపీడీవో యం వెంకటేశ్వర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ట్రాన్స్కో, పంచాయతీ రాజ్ తదితర అధికారులతో పాటు ఫారెస్ట్ సిబ్బంది నిరంతరం జాతరలో పర్యవేక్షిస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

- అభివృద్ధి పనులకు నా వంతు సహకారం అందిస్తా
- ఆదిలాబాద్ ఎంపీ గేడం నగేష్

నార్నూర్, నవంబర్ 26(విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎంపీ గేడం నగేష్ అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. గురువారం నార్నూర్ మండలంలోని ఉమ్రి, మల్లెంగి గ్రామాల్లో ఆయన పర్యటించి స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనుల అవసరాలపై ప్రజలతో చర్చించారు. ముందుగా ఉమ్రి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ గేడం నగేష్ మాట్లాడుతూ.. గ్రామంలో శ్రీ జగదంబా దేవి ఆలయ నిర్మాణానికి రూ.3 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే బీవీజీ రామ్జీ పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణానికి, అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోందని, కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న నిధులతోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు ఆశించిన స్థాయిలో సహకరించడం లేదని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో



రహదారులు, తాగునీరు, విద్య, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర నిధులను వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం మల్లెంగి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీ పాల్గొని గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు అంగన్‌వాడీ కేంద్రం మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానికంగా ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెంగి సర్పంచ్ రాథోడ్ శంకర్రావు, ఉమ్రి సర్పంచ్ జాదవ్ సేవంతాబాయి, గ్రామస్థులు ఉత్తం, శివ, జగన్నాథ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వింటేజ్ కాఫీ రూ.1,500 కోట్ల పెట్టుబడి

- తొలి దశ యూనిట్‌కు మంత్రి భూమి పూజ
- ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా తెలంగాణ
- వింటేజ్ కాఫీ భారీ విస్తరణ.. 1,000 మందికి ఉపాధి
- యూరప్, అమెరికాకు తెలంగాణ కాఫీ ఎగుమతి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

గజ్వేల్, 26 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు హబ్‌గా ఎదుగుతున్న తెలంగాణలో కార్యకలాపాలను విస్తరించేందుకు 'వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్' ముందుకొచ్చింది. సిద్దిపేట జిల్లా వర్గల్‌లోని తెలంగాణ స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ లో సుమారు రూ.1,500 కోట్లతో రెండు దశల్లో 'ఫ్రీజ్ డ్రైడ్ ఇన్‌స్టంట్ కాఫీ' ప్లాంట్‌ను నిర్మించనుంది. ఏటా 5,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో తొలి దశలో ఏర్పాటు చేయబోయే యూనిట్ కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ... 'గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ డెస్టినేషన్'గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న సంస్థల విస్తరణకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ముఖ్యంగా... ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల ఏర్పాటును ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. దక్షిణాసియాలోనే మొట్టమొదటిసారిగా అత్యంత అధునాతనమైన 'రోటో టెక్నాలజీ'ని ఈ ప్లాంట్ లో వినియోగిస్తున్నారన్నారు. కొత్తగా వేయి మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుందన్నారు. అత్యాధునిక ఫ్రీజ్-డ్రైడ్ కాఫీ తయారీ సాంకేతికతలో స్థానిక యువత, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తారన్నారు. 2027 చివరి నాటికి ఈ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం 11 వేల మెట్రిక్ టన్నులకు చేరుకుంటుందన్నారు. యూరప్, ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియా, అమెరికా, రష్యా, సీఐఎస్ తదితర దేశాలకు 'మేడ్ ఇన్ తెలంగాణ' ఫ్రీజ్-డ్రైడ్ ఇన్‌స్టంట్ కాఫీ ఎగుమతి అవుతుందన్నారు. పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూలమైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకరిస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ చైర్మన్, ఎండీ తాటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు

దౌల్తాబాద్,నవంబర్ 26 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉమ్మడి నరసింహారెడ్డి కుమార్తె వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, తిర్మలాపూర్ సర్పంచ్ బండారు లాలూ,మాచిన్‌పల్లి సర్పంచ్ బొక్కల నాగరాజు, శేరిపల్లి బంధారం సర్పంచ్ పెరుమాండ్ల నర్సింలు,సీనియర్ జర్నలిస్టులు బ్యాగరీ శంభులింగం, ముద్రకోళ్ల యాదగిరి, కేంసారం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు తలారి యేసు తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.

జాతరలో మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట

- ఆపద వేళ అండగా ప్రభుత్వ సహాయ సేవలు..

- హెల్ప్‌లైన్ నంబర్లపై విస్తృత ప్రచారం.



భూపాలపల్లి, నవంబర్ 26(విజన్ ఆంధ్ర) జాతరలు, జనసమ్మర్ద ప్రాంతాల్లో మహిళలు, చిన్నారుల భద్రతకు భరోసా కల్పించడంతో పాటు, ఆపద సమయాల్లో తక్షణ సహాయం పొందేలా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. రేగొండ మండలం తిరుమలగిరిలోని ప్రసిద్ధ బుగులోని జాతరలో గురువారం భక్తులకు ప్రభుత్వ హెల్ప్‌లైన్ సేవలు, సఖి కేంద్రం అందిస్తున్న సహాయంపై విస్తృతంగా అవగాహన కల్పించారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి సూచనల మేరకు సఖి కేంద్రం, బాలల హక్కుల విభాగం (BRB), జిల్లా మహిళా సాధికారత కేంద్రం (DHEW) సిబ్బంది జాతరకు వచ్చిన భక్తులకు మహిళలు, పిల్లల రక్షణ కోసం అందుబాటులో ఉన్న 1098, 181, 14567, 100 హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాధాన్యతను వివరించారు. ఎలాంటి ఆపద ఎదురైనా భయపడకుండా వెంటనే సంబంధిత నంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు.

ఈ సందర్భంగా సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ గాయత్రి మాట్లాడుతూ.. హింస, వేధింపులు, కుటుంబ సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు సఖి కేంద్రం ద్వారా కౌన్సెలింగ్, న్యాయ సహాయం, తాత్కాలిక వసతి, పోలీసు సహకారం వంటి సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని వివరించారు. మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, నమస్యలను దాచిపెట్టకుండా ప్రభుత్వ సహాయ వ్యవస్థలను ఆశ్రయించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, సీఐ రత్నాకర్ రావు, ఎస్సైలు మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. జాతరకు వచ్చే భక్తులకు భద్రతా సేవల సమాచారం చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం అడ్మిన్ గాయత్రి, సైకో సోషల్ కౌన్సిలర్ మాధవి, ఎంటీఎస్ సుమలత, డ్రైవర్ కుమార్, బీఆర్‌బీ సిబ్బంది ఓఆర్‌డబ్ల్యూ సోషల్ కుమార్, సూపర్వైజర్ ప్రవీణ్ కుమార్, కేస్ వర్కర్ సాయి, డీహెచ్‌ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ మమత తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావ వేడుకలు..

రాజ్యాంగ పీఠికతో ప్రతిజ్ఞ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25 (విజన్ ఆంధ్ర) : ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్మల్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా, ఈ వేడుకల్లో భాగంగా రాజ్యాంగ దినోత్సవాన్ని కూడా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలందరూ భారత రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠించి; రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బి. శ్రీనివాస్, కోశాధికారి అబ్దుల్ సాధిక్, ప్రధాన కార్యదర్శి సి. హెచ్. వినోద్ కుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి మెరుగు రాజన్న, అధికార ప్రతినిధి (స్పోక్స్‌పర్సన్) వసంత్ రావు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- విద్యార్థులకు ASU జిల్లా అధ్యక్షుడు పెందోర్ సంతోష్ పిలుపు



గాదిగూడ, నవంబర్, (విజన్ ఆంధ్ర): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని అన్ని రంగాల్లో రాణించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం (ూూఖ) ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పెందోర్ సంతోష్ పిలుపునిచ్చారు. గాదిగూడ మండలం సీతాగూడ గ్రామంలో అర్ధరాత్రి వరకు ఉత్సాహంగా నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఓటములకు నిరాశ చెందకుండా నిరంతరం సాధన చేస్తూ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, సామాజిక చైతన్యంపై దృష్టి సారించాలని కోరారు. గ్రామీణ యువతకు సరైన ప్రోత్సాహం అందిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురాగలరని ఆశాభావం వ్యక్తం

రాజ్యాంగంపై విద్యార్థినులు సంపూర్ణ అవగాహన పెంచుకోవాలి



- మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

- విద్యార్థినులకు రాజ్యాంగ హక్కులపై అవగాహన

- రాజ్యాంగం సామాన్య ప్రజలకు ఆత్మగౌరవం

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనిత అబ్రహం

గజ్వేల్, 26 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర): భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. రాజనీతి శాస్త్ర విభాగం, పాలన శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 మరియు యూనిట్-2 సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రజలకు లభించిన అద్భుతమైన వరమని, ముఖ్యంగా విద్యార్థులు రాజ్యాంగంపై సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని కోరారు. వైస్ ప్రిన్సిపల్ కమల క్రిస్టియన్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, సమానత్వంతో విద్యార్థినులు మహిళా సాధికారత సాధించాలని పిలుపునిచ్చారు. పాలన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బి. మురళీధర్ కేశవానంద భారతి కేసు తీర్పు రాజ్యాంగానికి, ప్రజల హక్కులకు రక్షణగా నిలుస్తుందని వివరించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ డి. సుజాత మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని, మౌలిక స్వరూపాన్ని మార్చలేని జీవన స్రవంతి అని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-1 కోఆర్డినేటర్ డాక్టర్ సౌజన్య విద్యార్థులు మై భారత్ యాప్‌లోని రాజ్యాంగ క్విజ్‌లో పాల్గొని కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్లు పొందాలని సూచించారు. రాజ్యాంగం సామాన్య ప్రజలకు ఆత్మగౌరవం, సమానత్వాన్ని అందించిందని కళాశాల సిబ్బంది విజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ ఎమ్ ఎమ్ లక్ష్మీ, డాక్టర్ బి. కస్తూరిబాయి, జె.వి.ఆర్. అర్చన, డాక్టర్ సరోజన, అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ రాజారావు, డాక్టర్ ఎం. చంద్రశేఖర్, స్వర్ణ, నజియా, నరేష్, ఉమరాణి, కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది శ్యామ్, శ్రీధర్, భాస్కర్, సంపత్, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.



సమానత్వం, సామాజిక న్యాయానికి బాటలు వేసిన రాజ్యాంగం

- మేదినీపూర్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా మెలగాలి

- ప్రతి పౌరుడికి హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్

- మేదినీపూర్ సర్పంచ్ భూర్గు మధుమోహన్

గజ్వేల్ నియోజకవర్గం, 26 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా మేదినీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ భూర్గు మధుమోహన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూర్గు మధుమోహన్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటైన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను అందించిందన్నారు. కులం, మతం, ప్రాంతం, భాష అనే భేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించాలనే గొప్ప ఆశయంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అణగారిన వర్గాలు, దళితులు, ఆదివాసీలు, బహుజనుల అభ్యున్నతికి రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం ఎంతో దోహదపడుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి సమానత్వం, సామాజిక సామరస్యంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, పాలక సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సంస్థ కార్పొరేట్ జీఎం (సేఫ్టీ)గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ గోపాల్ తివారీ

భూపాలపల్లి నవంబర్ 26 (విజన్ ఆంధ్ర)ఏ రియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జీఎం శ్రీ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఆయనకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి, మొక్కను అందజేశారు.అనంతరం శ్రీ కృష్ణ గోపాల్ తివారీ కేటీకే 5 ఇంక్లైన్ గనిని సందర్శించి, గనిలో అమలవుతున్న భద్రతా ప్రమాణాలు, బొగ్గు ఉత్పత్తి కార్యకలాపాలు, కార్మికుల రక్షణ కోసం యాజమాన్యం చేపడుతున్న చర్యలను సమీక్షించారు.

ముందుగా గని అధికారులతో సమావేశమైన ఆయన, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. గనిలో ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలు, భద్రతా వ్యవస్థల పనితీరు, కార్మికుల రక్షణ కోసం అమలు చేస్తున్న చర్యలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.

అనంతరం భద్రతా ప్రమాణాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలవుతున్నాయో స్వయంగా పరిశీలించేందుకు భూగర్భ గనిలోకి వెళ్లి గని కార్యకలాపాలను పరిశీలించారు. కార్మికుల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రమాద రహిత పని వాతావరణం కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించే క్రమంలో



ఎట్టి పరిస్థితుల్లోనూ భద్రతా ప్రమాణాలను విస్మరించరాదని పేర్కొన్నారు.

ఈ పర్యటనలో ఆర్జీ రీజియన్ జీఎం (సేఫ్టీ) శ్రీ మల్లారపు మల్లయ్య, ఏరియా ఇంజినీర్ శ్రీ +వీ రామన్ వి పాఠక్, ఏజీఎం (ఐఈడీ) జోతి ఏజీఎం (ఈ&ఎం) సంభశివరావు డిజిఎం(ఫైనాన్స్) రాజేశ్వర్ గారు, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ ,సర్వే ఆఫీసర్ శైలేంద్ర కుమార్ గారు, కేటీకే 1 గ్రూప్ ఏజెంట్ శ్రీ ఎం. తిరుపతి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీ రాంబాబు, గ్రూప్ ఇంజినీర్ శ్రీ సారంగపాణి, కేటీకే 5 ఇంక్లైన్ గని మేనేజర్ శ్రీ మాచర్ల రమేష్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీ పెద్దపాటి అభిషేక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ మార్చ్‌లో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దౌల్తాబాద్,నవంబర్ 26(విజన్ ఆంధ్ర): భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే లక్ష్యంగా టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన సంవిధాన్ రక్షక్ మార్చ్‌లో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ మార్చ్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని లిబర్టీ వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం అక్కడి నుంచి నెక్లెస్ రోడ్డులోని మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సంవిధాన్ రక్షక్ మార్చ్ కొనసాగింది. ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగం కల్పించిన హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు అందించడంతో పాటు ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్‌రెడ్డితో పాటు తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్‌రెడ్డి, దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, జిల్లా కార్యదర్శి పద్మారెడ్డి, దుబ్బాక నియోజకవర్గ కోఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్‌రెడ్డి, సర్పంచులు బొక్కల నాగరాజు, పెరుమాండ్ల నర్సింలుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమాలో ఇద్దరికి అవకాశం ఇవ్వాలి

- బీమా ప్రారంభ, రెన్యూవల్ తేదీలను రసీదులో ముద్రించాలి

- దరఖాస్తు నమోదైన రోజు నుంచే బీమా రక్షణ కల్పించాలి

- రైతు బీమా రెన్యూవల్ కాక నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి

- బీఆర్ఎస్ నాయకులు ఎన్ సి సంతోష్

గజ్వేల్, 26 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకంలో కుటుంబానికి చెందిన ఇద్దరు అర్హులైన పెద్దలకు బీమా రక్షణ కల్పించాలని సిద్దిపేట జిల్లా గజ్వేల్ బీఆర్ఎస్ నాయకులు ఎన్ సి సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిసెంబర్ 18 వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, పథకం విధివిధానాలపై ప్రజల్లో ఉన్న సందేహాలను ప్రభుత్వం తక్షణమే నివృత్తి చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం ఒక్కరికి మాత్రమే పరిమితం చేసిన ఈ పథకంలో, కుటుంబం ఎంచుకున్న ఇద్దరు పెద్దలకు రక్షణ కల్పించాలి. వారిలో ఎవరు ముందుగా మరణించినా నామినీకి రూ. 5 లక్షల బీమా సొమ్ము చెల్లించాలి. ఇప్పటికే ఒకరి పేరుతో నమోదు చేసుకున్న కుటుంబాలకు రెండో సభ్యుడిని చేర్చుకునే వెసులుబాటు ఇవ్వాలన్నారు. నమోదు రసీదు రాగానే బీమా మొదలైందని ప్రజలు భావించే అవకాశం ఉన్నందున, బీమా ఏ తేదీ నుంచి వర్తిస్తుందో ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి. ఆ ప్రారంభ తేదీని రసీదులో ముద్రించడంతో పాటు, లబ్ధిదారుల మొబైల్ ఫోన్లకు సందేశం పంపాలన్నారు. డిసెంబర్ 18 వరకు జరిగే ప్రక్రియలో పేరు నమోదు చేసుకున్న వ్యక్తి, పాలసీ అధికారికంగా ప్రారంభమయ్యే లోపు మరణిస్తే నామినీకి రూ. 5 లక్షలు అందుతాయో లేదో స్పష్టం చేయాలని, దరఖాస్తు విజయవంతంగా నమోదైన తేదీ నుంచే కవరేజీ వర్తించేలా నిబంధన పెట్టాలన్నారు. మొదటి పాలసీ ఎప్పుడు ముగుస్తుంది, తర్వాతి ఏడాది ఏ తేదీన రెన్యూవల్ అవుతుంది, రెన్యూవల్ ఆటోమేటిక్‌గా జరుగుతుందా లేక మళ్లీ దరఖాస్తు చేయాలా అనే వివరాలను ముందే వెల్లడించి, బీమా రక్షణకు ఎలాంటి విరామం రాకుండా చూడాలన్నారు.



ఈ ఏడాది ఆగస్టు నుండి రైతు బీమా రెన్యూవల్ చేయకపోవడం వల్ల నష్టపోయిన దాదాపు 3 వేల రైతు కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు.

మల్లంపల్లి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం..

– ఇద్దరి పరిస్థితి విషమం!

ఉపాధి హామీ పనుల నుంచి తిరిగి వస్తుండగా బైక్‌ను వెనుక నుంచి ఢీకొన్న కారు





మల్లంపల్లి (విజన్ ఆంధ్ర): ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రం శివారులోని ఫంక్షన్ హాల్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఉపాధి హామీ పనులకు వెళ్లి తిరిగి వస్తున్న ఇద్దరు వ్యక్తులు బైక్‌పై ప్రయాణిస్తుండగా, వెనుక నుంచి వచ్చిన కారు బైక్‌ను బలంగా ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో గౌస్‌పల్లి గ్రామానికి చెందిన ఎండీ అజీజ్ (40), గౌస్ (45) తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

ప్రమాదానికి కారణమైన కారు నంబర్ యీ 24 జు 1151 గా గుర్తించారు.

రోడ్డు ప్రమాదంతో స్థానికంగా ఆందోళన నెలకొంది. ఇద్దరు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

అల్గునూర్ సభకు భారీగా తరలిరావాలి

దీక్షా దివస్ పోస్టర్ ఆవిష్కరించిన హుస్నాబాద్ బీఆర్ఎస్ నాయకులు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 26 : ఈ నెల 29న అల్గునూర్‌లో నిర్వహించనున్న దీక్షా దివస్ భారీ బహిరంగ సభ పోస్టర్‌ను సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బీఆర్ఎస్ నాయకులు గురువారం ఆవిష్కరించారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పెరుక భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ దాదాపు రెండు దశాబ్దాల పాటు అలుపెరగని పోరాటం చేశారని, అనేక ఉద్యమాలు, అమరుల ప్రాణత్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. కరీంనగర్ నుంచి అల్గునూర్ మీదుగా వెళ్తున్న సమయంలో కేసీఆర్‌ను అల్గునూర్ చౌరస్తా వద్ద అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించారని గుర్తుచేశారు. అనంతరం ఆయన చేపట్టిన అమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పిందన్నారు. పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెరుక భాగ్యరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాయని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో రైతులు తాగునీరు, సాగునీరు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పంటలు పండించలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో మరోసారి ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 29న అల్గునూర్‌లో జరిగే దీక్షా దివస్ సభకు హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గాదెపాక రవీందర్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. అన్వర్, నాయకులు కాయిత రాజేందర్ రెడ్డి, అనుమాండ్ల ప్రభాకర్ రెడ్డి, ఎం. ప్రభాకర్ రెడ్డి, బండి రమణారెడ్డి, బత్తుల జగ్జీవన్ రామ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 26 – భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

నవంబర్ 26 -- భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

జై భీమ్ -- జై భారత రాజ్యాంగం

ఈరోజు హనుమకొండలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన లిదళితరత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్‌లి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో నవంబర్ 26వ తేదీ ఎంతో చారిత్రాత్మకమైన, గర్వించదగిన రోజు. 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ సభ మన దేశ రాజ్యాంగాన్ని ఆమోదించింది. అందుకే ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీని లిలిభారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం (జశీఅర్అ–ఓఅశీఅ ఝుఎ)లిలిగా జరుపుకుంటున్నాం. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అద్భుతమైన సేవలు అందించారు. రాజ్యాంగ సభకు అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ గారు వ్యవహరించారు.

భారత రాజ్యాంగ రూపకల్పనకు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటైన మన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు, స్వేచ్ఛలు, సమానత్వం, న్యాయం కల్పించే మహోన్నతమైన గ్రంథం.

భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు -- కోట్లాది మంది అణగారిన ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు, ఆత్మగౌరవానికి ప్రతీక!

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలు, పేదలు, బలహీన వర్గాలు మరియు అణగారిన వర్గాల హక్కులకు భారత రాజ్యాంగం ఒక బలమైన రక్షణ కవచం.

మన రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ కల్పించిన ముఖ్యమైన హక్కులు:

– సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం.

– భావప్రకటన స్వేచ్ఛ.

– సమానత్వపు హక్కు.



– మత స్వేచ్ఛ.

– విద్యా, సాంస్కృతిక హక్కులు.

– అంటరానితన నిర్మూలన.

– కుల, మత, ప్రాంత, భాషా వివక్షకు వ్యతిరేకంగా రక్షణ.

– విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యంలో అర్హులైన వర్గాలకు ప్రత్యేక రక్షణలు.

గుడికి వెళ్లే హక్కు, బడిలో చదువుకునే హక్కు, సమాజంలో గౌరవంగా జీవించే హక్కు, ప్రశ్నించే హక్కు, ఓటు వేసే హక్కు -- ఇవన్నీ మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతో విలువైనవి.

రాజ్యాంగం మనకు హక్కులను మాత్రమే ఇవ్వలేదు. దేశ ఐక్యతను కాపాడటం, ఇతరుల హక్కులను గౌరవించడం, సోదరభావంతో జీవించడం వంటి బాధ్యతలను కూడా గుర్తుచేస్తుంది.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు తన అపారమైన జ్ఞానం, మేధస్సు, కృషి, దూరదృష్టితో భారతదేశానికి అందించిన ఈ మహోన్నత రాజ్యాంగాన్ని మనం ఎప్పటికీ మరచిపోకూడదు. ఆయన చేసిన కృషిని ప్రతి భారతీయుడు స్మరించుకోవాలి. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలి. మన గ్రామం నుంచే రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టుదాం. మన గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రం నుంచి దేశవ్యాప్తంగా రాజ్యాంగ పండుగను ఘనంగా నిర్వహిద్దాం.

ఈ నవంబర్ 26వ తేదీన జిల్లాలోని, రాష్ట్రంలోని ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని భారత రాజ్యాంగాన్ని చేతబట్టి, రాజ్యాంగ పీఠికను చదివి, రాజ్యాంగ విలువలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేద్దాం.

ప్రతి గ్రామంలో రాజ్యాంగ అవగాహన కార్యక్రమాలు నిర్వహిద్దాం. యువతలో చైతన్యం తీసుకువద్దాం. విద్యార్థులకు రాజ్యాంగ ప్రాముఖ్యతను తెలియజేద్దాం. మహిళలకు, పేదలకు, బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పిద్దాం.

మన హక్కుల కోసం మనమే చైతన్యవంతులం కావాలి. మన రాజ్యాంగాన్ని మనమే కాపాడుకోవాలి. కులమతాలకు అతీతంగా ఐక్యంగా నిలబడి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి.

రాజ్యాంగాన్ని గౌరవిద్దాం -- రాజ్యాంగ విలువలను ఆచరిద్దాం – – అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం.

మనం మౌనంగా ఉంటే మన హక్కుల గురించి మరచిపోతాం. మనం చైతన్యవంతులమైతేనే సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించగలం. అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి మండల ప్రజలు యువత విద్యార్థులు కవులు కళాకారులు అన్ని వర్గాలవారు పాటించవలసిందిగా కోరుతున్నాను.

రాజ్యాంగమే మన బలం – సమానత్వమే మన లక్ష్యం – అంబేద్కర్ ఆశయాలే మన మార్గం! లిజై భీమ్ విప్లవం వర్ధిల్లాలిలి

ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు!

కార్తీక దీప కాంతులతో మెరిసిపోయిన నాచారం గుట్ట

- అష్టదళ పద్మం ఆకారంలో కార్తీక దీపాలు!

- కార్తీక 17వ రోజు వేడుకలు

- నాచారం గుట్టలో శాస్త్రోక్తంగా దీపోత్సవం

గజ్వేల్ నియోజకవర్గం, 26 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచారం గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కార్తీకమాసం 17వ రోజు (గురువారం) సందర్భంగా కార్తీక దీపోత్సవం మరియు ఆకాశ దీపారాధన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి బి. రంగాచారి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో అష్టదళ పద్మం ఆకారంలో భక్తులు దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం తరఫున భక్తులందరికీ ఉచితంగా దీపాలను పంపిణీ చేశారు. ఆలయ ఉప ప్రధానార్చకులు శ్రీమాన్ బి. జగన్నాథచార్యులు ఈ వేడుకలను పర్యవేక్షిస్తూ, శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బందితో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

రాజ్యాంగ పరిరక్షణకు సమష్టి కృషి చేయాలి

– హుస్నాబాద్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 26 : భారత రాజ్యాంగ పరిరక్షణకు అన్ని రాజకీయ పార్టీలు, కుల,మత, ప్రజా సంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని పలువురు నాయకులు పిలుపునిచ్చారు.రాజ్యాంగ పరిరక్షణ వేదిక హుస్నాబాద్ మండలం ఆధ్వర్యంలో నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. భిన్న మతాలు, కులాలు, జాతులు, ప్రాంతాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, సామాజిక న్యాయం కాపాడేందుకు ప్రజల్లో రాజ్యాంగంపై చైతన్యం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి,కౌన్సిలర్లు గాదెపాక రవిందర్, కొండ రజిత,నాయకులు కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, వడ్డేపల్లి వెంకటరమణ, భాగ్యరెడ్డి, వెన్న రాజు, ప్రభాకర్ రెడ్డి, ఐలేని మల్లారెడ్డి, పచ్చిమట్ల రవీందర్, చిత్తారి రవిందర్,బర్రె లింగారెడ్డి, వడ్డేపల్లి మల్లేశం, హసన్, అన్వర్, మార్క అనిల్, ఇల్లందుల లక్ష్మణ్, నాంపల్లి సమ్మయ్య, మడప ప్రభాకర్ రెడ్డి, ఆరె కిశోర్, రాజ్ కుమార్, బత్తుల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.వీరితోపాటు జేఏసీ నాయకులు,కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, బీఎస్పీ పార్టీల నాయకులు, అంబేద్కర్ సంఘం, మాల మహానాడు, బీసీ సంఘం, గిరిజన, మైనారిటీ సంఘాల ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, విశ్రాంత ఉద్యోగుల సంఘాల బాధ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



జాన్ పహాడ్ చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు..

- లక్షల రూపాయలు స్కాం.. దర్గా ఉపసర్పంచ్ రాజు రాథోడ్.

- రైల్వే లైన్ నిర్మాణం పేరుతో ఇష్టారాజ్యమా?

- గ్రామ కార్యదర్శి తెలియకుండా మట్టి తవ్వకాలు ?

-రోడ్లపై దుమ్ముతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు!

- చెరువు పూడిక పేరుతో... లక్షల రూపాయలు స్కాం?

పాలకవీడు నవంబర్ 26 (విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా, పాలకీడు మండలం, జాన్ పహాడ్ గ్రామంలోని చెరువులో రైల్వే లైన్ నిర్మాణం కోసం ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని అక్రమంగా తవ్వి తరలిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ చెరువులో మట్టి తవ్వకాలు జరుగుతున్నప్పటికీ గ్రామ కార్యదర్శికి సమాచారం లేకుండానే ఈ వ్యవహారం కొనసాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

ప్రభుత్వానికి చెందిన చెరువులో మట్టి తవ్వాలంటే సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అలాంటిది రైల్వే లైన్ నిర్మాణం పేరుతో ఎవరి అనుమతితో మట్టిని తవ్వుతున్నారు? ఏ ప్రభుత్వ శాఖ అనుమతులు ఇచ్చింది? ఎంత పరిమాణంలో మట్టిని తరలిస్తున్నారు? అనే విషయాలను అధికారులు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది. మరోవైపు మట్టి టిప్పర్లు గ్రామంలోని రహదారులపై అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండటంతో విపరీతమైన దుమ్ము లేస్తోంది. దీంతో రోడ్ల వెంట నివసించే ప్రజలు, చిన్నపిల్లలు, వృద్ధులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుమ్ము కారణంగా ప్రజల



ఆరోగ్యానికి కూడా ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో సంబంధిత జిల్లా అధికారులు, ఇరిగేషన్ శాఖ, మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి జాన్ పహాడ్ చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. జాన్ పహాడ్ చెరువులో జరుగుతున్న మట్టి తవ్వకాలపై తక్షణమే విచారణ చేపట్టాలి.రైల్వే లైన్ నిర్మాణం కోసం మట్టి తవ్వడానికి ఇచ్చిన అనుమతుల వివరాలను బహిర్గతం చేయాలి. అనుమతులు లేకుండా మట్టి తవ్వుతున్నట్లు తేలితే తక్షణమే తవ్వకాలను నిలిపివేయాలి. గ్రామ కార్యదర్శికి సమాచారం లేకుండా ఈ పనులు ఎలా జరుగుతున్నాయో విచారించాలి. మట్టి టిప్పర్ల రాకపోకల వల్ల రోడ్లపై ఏర్పడుతున్న దుమ్మును నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలి. చెరువు ప్రభుత్వ ఆస్తి కాబట్టి దాని సహజ స్వరూపం, నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతినకుండా కాపాడాలి దర్గా ఉపసర్పంచ్ రాజు రాథోడ్ డిమాండ్ చేశారు.

దీక్షా దివస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- అడప సంతోష్ పటేల్

మహాదేవపూర్ నవంబర్ 26 (విజన్ ఆంధ్ర) ఈ నెల 29న కరీంనగర్ జిల్లా అలుగునూర్‌లో నిర్వహించనున్న దీక్షా దివస్ బహిరంగ సభకు విజయవంతం చేయాలనీ దీ=నా కాళేశ్వరం నాయకులు అడప సంతోష్ పటేల్ అన్నారు. ఈ భారీ బహిరంగ సభకు కాళేశ్వరం గ్రామం మరియు పలు ప్రాంతాల నుండి దీ=నా పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని అన్నారు. మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధూకర్ గారి నాయకత్వం లో మంథని నియోజకవర్గ దీ=నా పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి పుట్ట మధుకర్ గారి నాయకత్వం ఎంత బలమైనదో చూపెట్టాలని మనవి చేసారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో నిర్వహించనున్న ఈ బహిరంగ సభ నేటి యువతకు తెలంగాణ ఉద్యమ చరిత్రను తెలియజేసే విధంగా ఉంటుందని తెలిపారు. ఈ తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ గారి పాత్ర, మరియు ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగస్థులు, ముక్యంగా తెలంగాణ ఉద్యమంలో అమరుడు అయినా శ్రీకాంత్ చారి ని గుర్తు చేసుకోవల్సి ఉంటుంది అన్నారు.



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దీ=నా పార్టీ అధికారంలో కి వచ్చాక గత పదేళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏమిటి? ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మూడేళ్ల పాలనలో ఏం జరుగుతోంది? ప్రజలను ఎలా ఇబ్బందులకు గురి చేస్తుందో తెలుసుకోవాలన్నారు.

తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన సమయంలో జన్మించిన నేటి యువతకు రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటం, తెలంగాణ రాష్ట్రం ఎలా సాకారమైందనే విషయాలు పూర్తిస్థాయిలో తెలియకపోవచ్చని పేర్కొన్నారు. చరిత్రను తెలుసుకున్నవారే భవిష్యత్తులో చరిత్ర సృష్టిస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.

ఈ నెల 29న అలుగునూర్‌లో నిర్వహించే దీక్షా దివస్ బహిరంగ సభకు మహాదేవపూర్, కాళేశ్వరం పలు ప్రాంతాలనుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలంగాణ ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని అడప సంతోష్ పటేల్ కోరారు.

లింగాపూర్ మండలంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

-డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు,

లింగాపూర్ నవంబర్ 26 (విజన్ ఆంధ్ర)లింగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కరుణ బుద్ధ విహార్ లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక సర్పంచ్,జాదవ్ రాజశేఖర్ రమా బాయి,మహిళా మండల్,అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న పరం పూజ్య డాక్టర్ బాబా సాహెబ్ ,అంబేద్కర్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్,జాదవ్ రాజశేఖర్ ఆయన మాట్లాడుతు భారత రాజ్యాంగం దేశ ప్రజలకు కల్పించిన ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సార్వ భౌమది కారం,వంటి గొప్ప ప్రజాస్వామ్య విలువలను వక్తలు స్మరించుకున్నారు. రాజ్యాంగం ప్రతి భారత్ పౌరుడికి సమాన హక్కులు కల్పిస్తూ, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదిగా నిలుస్తోందని గుర్తుచేశారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగ సేవలను కొనియాడుతూ, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు.అనంతరం ఎస్సై,సురేష్ కుమార్ భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ గౌరవభావం కలిగి ఉండటంతో పాటు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలనిభారత రాజ్యాంగం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి మాదక ద్రవ్యల వినియోగానికి యూవత దూరంగా ఉండాలని,అంబేద్కర్ చుప్పిన స్ఫూర్తి ని ,గుర్తు చేస్తు,బోదించు నమీకరించు,పోరాడు,మూడు నందేహాలను పాటించాలని. నమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం అనే రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలందరూ తమ నిత్యజీవితంలో ఆచారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది లు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల సిబ్బందిలు లు,యం పి పి ఎస్, ప్రధానోపాధ్యాయురాలు,ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది లు, మాజి జడీపీటీసీ,రకబాయి,లక్య నాయక్,పిక్లతాండ, సర్పంచ్, కిషన్, ఎల్లా పట్టార్, సర్పంచ్,పవార్ బబ్లు,వివిధ కార్యాలయ అధికారులు పోలీస్ సిబ్బంది లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి:

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి అర్హులైన కుటుంబాల వివరాలను సేకరించి, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.

గురువారం ఆయన మహమ్మదాబాద్ మండలం మోకర్లాబాద్ గ్రామాన్ని సందర్శించి, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం కింద లబ్ధిదారుల వివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ గ్రామంతో పాటు గండీడ్ మండల కేంద్రంలో జరుగుతున్న నమోదు ప్రక్రియను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. పథకానికి అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి, వారి వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఈ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.



డప్పు చాటింపుతో దీక్షా దివస్‌కు ఆహ్వానం

-నవంబర్ 29న అలుగునూరులో భారీ సభ.. కేటీఆర్ హాజరు

-తెలంగాణ చరిత్రలో నవంబర్ 29 కీలక మలుపులి

-ప్రజలంతా తరలిరావాలి..

- మాజీ మంత్రి గంగుల కమలాకర్ పిలుపు

కరీంనగర్: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన దీక్షా దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ పార్టీ సన్నద్ధమవుతోంది. ఈ నెల 29న కరీంనగర్ జిల్లా అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో డప్పు చాటింపు కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరై స్వయంగా డప్పు కొట్టి ప్రజలకు సభకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేస్తూ ఆహ్వానించారు.

ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మీడియాతో మాట్లాడుతూ.. ఒకప్పుడు గ్రామాల్లో ఏదైనా శుభకార్యం నిర్వహించాలన్నా, ముఖ్యమైన సమావేశం ఏర్పాటు చేయాలన్నా, ప్రజలకు సమాచారం చేరవేయాలన్నా డప్పు చాటింపే ప్రధాన ప్రచార సాధనంగా ఉండేదన్నారు. గ్రామంలో డప్పు చాటింపు వినిపిస్తే ఏదో ముఖ్యమైన కార్యక్రమం జరుగుతుందని భావించి ప్రజలంతా తప్పనిసరిగా హాజరయ్యేవారని గుర్తుచేశారు. అదే సంప్రదాయాన్ని



గుర్తుచేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ చరిత్రలో కీలక ఘట్టమైన దీక్షా దివస్ సభకు ప్రజలను ఆహ్వానించేందుకు డప్పు చాటింపు చేపట్టినట్లు వివరించారు.

తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపు

2009 నవంబర్ 29 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజని గంగుల పేర్కొన్నారు. దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న వివక్ష, వెనుకబాటుతనం, దోపిడీకి చరమగీతం పాడాలనే సంకల్పంతో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పదవులు, రాజకీయ ప్రలోభాలను పక్కనపెట్టి ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఉద్యమాన్ని ముందుకు నడిపించారని అన్నారు. 2009 నవంబర్ 9న అలుగునూరు వద్ద కేసీఆర్‌ను అరెస్టు చేసినప్పటికీ ఉద్యమం ఆగలేదని, అరెస్టుతో తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమం మరింత ఉధృతమైందని గుర్తుచేశారు. ప్రజా ఉద్యమం, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆ దీక్ష చారిత్రక మలుపుగా నిలిచిందని పేర్కొన్నారు.

నాలుగు కోట్ల ప్రజల చారిత్రక కార్యక్రమం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోయి ఉంటే నేడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సాధ్యమయ్యేది కాదని గంగుల అన్నారు. దీక్షా దివస్ అనేది కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం కాదని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సంబంధించిన చారిత్రక సందర్భమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులు, ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు, కవులు, మేధావులు, వారి కుటుంబాలను స్మరించుకుని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

29న అలుగునూరులో భారీ సభ

ఈ నెల 29న అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ సభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని గంగుల వెల్లడించారు. మధ్యాహ్నం 3 గంటలకు సభ ప్రారంభమవుతుందని, వేలాది మంది ప్రజలతో భారీ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులు, కవులు, మేధావులను ఘనంగా సన్మానించనున్నట్లు చెప్పారు.

కరీంనగర్ నగరంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో డప్పు చాటింపు ద్వారా ప్రజలకు సభ సమాచారాన్ని చేరవేస్తున్నట్లు తెలిపారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బీఆర్ఎస్ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తాయని పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమ చరిత్రను గుర్తుచేసే దీక్షా దివస్ సభను ప్రతి ఒక్కరూ తమ సొంత కార్యక్రమంగా భావించి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు.



జాబ్ మేళాకు విశేష స్పందన

- యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- డా. వేల్పుల విజేత, జిల్లా ఉపాధి కల్పనాధికారిణి

నిజామాబాద్ నవంబర్ 26: (విజన్ ఆంధ్ర) స్థానిక జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. వేల్పుల విజేత జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో వరుణ్ మోటార్స్ వారు రిలేషన్ షిప్స్ మేనేజర్ పోస్టు కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. జాబ్ మేళా లో (160) మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలో పాల్గొనగా (62) మంది ఉద్యోగానికి ఎంపికైనారు . ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారిని వేల్పుల విజేత మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా పెట్టుకొని జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయాలు పనిచేస్తున్నాయని, నెలకు రెండు జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి స్థానిక యువత ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి మార్గంలో స్థిరపడాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ కంపెనీ ప్రతినిధులు శివ కుమార్, ఆతిక్ మరియు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం సిబ్బంది అనిత్ గౌడ్ , స్వాతి, సాయినాథ్, సత్యనారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అనంతుల మదన్ మోహన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో అధునాతన సేవలు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్న జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి26 నవంబర్(విజన్ ఆంధ్ర) సిద్దిపేట జిల్లా కేంద్రం అర్బన్ మండలం ఎన్సాన్ పల్లిలో " అనంతుల మదన్మోహన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల భవనమునిర్మాణ పనులను లిజిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల డైరెక్టర్ విమల థామస్, టిజిఎంఐడిసి ఇంజనీర్లు మరియు సిద్దిపేట ప్రభుత్వ జెనరల్ ఆసుపత్రిసూపరింటెండెంట్ తో కలిసిఆసుపత్రిలోని ఐదు అంతస్తులను తిరిగి నిర్మాణ పనులను, గదులనుపరిశీలించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....

అనంతుల మదన్మోహన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లో ప్రజలకు అధునాతన ఉచిత వైద్య సేవలు అందించేందుకు నిర్మించిన ఈ వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యసేవలుఅందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి రెండు అంతస్తులను అత్యవసర సేవలతో పాటు అన్ని ముఖ్య విభాగాల వైద్య సేవలు అందించేందుకు వీలుగా అవసరమైన అన్ని వసతులతో సిద్ధం చేయాలని టీజీఎంఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి నిర్మాణం జాప్యం కాకుండా ఒక్కొక్క ఫ్లోర్లో ఎంతవరకు పూర్తయింది, ఎంత పెండింగ్ ఉంది, పూర్తి వివరాలు మరియు పూర్తి చేయడానికి కావలసిన అదనపు నిధులు ఎస్టిమేట్ వేసి సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముందుగా పూర్తయిన గదులను, ఫర్నిచర్, వివిధ పరికరాలు ఎక్కువమంది లేబర్ ను పెట్టి శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం " అనంతుల మదన్మోహన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లి " లో భాగంగా సిద్దిపేట ఆర్టీవో కార్యాలయం సమీపంలో నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల పనులలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

నర్సింగ్ కళాశాల పనులలో వేగం పెంచాలని, చేసిన పనులు సైతం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత కాల వ్యవధిలోపు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు. నిర్మాణానికి అదనపు నిధుల కోసం ఎస్టిమేట్ సిద్ధం చేసి అందించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట డిఎం అండ్ హెచ్ ఓ ధనరాజ్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

పోనకల్ గ్రామంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- రాజ్యాంగ స్ఫూర్తితోనే సమాజ అభివృద్ధి

- ఉప సర్పంచ్ అప్పల జలపతి

జన్నారం, నవంబర్ 26 (విజన్ ఆంధ్ర): భారత రాజ్యాంగ స్ఫూర్తితో నే సమాజ అభివృద్ధి జరుగుతుందని పోనకల్ గ్రామ ఉప సర్పంచ్ అప్పల జలపతి అన్నారు. గురువారం రోజున జన్నారం మండలంలోని పోనకల్ గ్రామపంచాయతీ కార్యా లయ ఆవరణలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు కలిసి రాజ్యాంగాన్ని గౌరవించి, దానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఉప సర్పంచ్ జలపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని హక్కులు, బాధ్యతలు, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలను ప్రతిఒక్కరూ గౌరవించాలని, రాజ్యాంగ స్ఫూర్తితోనే సమాజ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్, వార్డు సభ్యులు మొసిన్, పిల్లి మల్లయ్య, నాయకులు రజాక్, బందెల ప్రేమ్ సాగర్, ధుమాల ప్రవీణ్, మహేందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో మానవత్వం చాటిన ఎడ్మ సత్యం

- మృతుని కుటుంబానికి ఎడ్మ కిష్టారెడ్డి ట్రస్ట్ ద్వారా రూ.5000 ఆర్థిక సాయం!

కల్వకుర్తి మున్సిపాలిటీ 3వ వార్డులో విషాదం - తాళ్ల రాము మృతితో శోకసంద్రంలో కుటుంబం

కల్వకుర్తి, నవంబర్ 26, విజన్ ఆంధ్ర: కల్వకుర్తి మున్సిపాలిటీ 3వ వార్డులో విషాదం నెలకొంది. ఆ వార్డులో నివాసం ఉంటున్న తాళ్ల రాము గురువారం మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలియగానే ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాలనీ వాసులు, బంధువులు, స్నేహితులు ఆయన ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. తాళ్ల రాము అకాల మరణంతో ఆ కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి ఇప్పుడు ఆర్థికంగా, మానసికంగా ఎంతో అండ అవసరమైన పరిస్థితి ఏర్పడింది.

ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం వెంటనే స్పందించారు. మానవత్వంతో ముందుకు వచ్చి, మృతుని కుటుంబాన్ని పరామర్శించేందుకు నేరుగా తాళ్ల రాము కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని, ఎలాంటి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ ఆ కుటుంబం బాధను తన బాధగా భావించారు.



అంతేకాకుండా ఎడ్మ కిష్టారెడ్డి ట్రస్ట్ ద్వారా తాళ్ల రాము కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సాయాన్ని కార్మికుల నాయకుడు సూర్య ప్రకాష్ ద్వారా అందజేశారు. మృతుని అంత్యక్రియలకు, కుటుంబ అవసరాలకు ఈ సాయం ఎంతో ఉపయోగపడుతుందని సూర్య ప్రకాష్ ఈ సందర్భంగా చెప్పారు. డబ్బు ఎంత అనేది కాదు, కష్టకాలంలో అండగా నిలబడటమే ముఖ్యమని, ఆ కుటుంబానికి ట్రస్ట్ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఎడ్మ కిష్టారెడ్డి ట్రస్ట్ ద్వారా గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, పేదలకు, అవసరంలో ఉన్నవారికి సాయం చేయడని ట్రస్ట్ లక్ష్యమని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ రాము నాయక్, లక్ష్మణ్, మల్లేష్, కొండల్, పర్వతాలు, సైదులు, మహేష్, అన్నాజీ, శ్రీను మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. వారంతా కూడా మృతుని కుటుంబానికి సానుభూతి తెలియజేసి, వారికి ధైర్యం చెప్పారు. తాళ్ల రాము మంచి వ్యక్తి అని, కాలనీలో అందరితో కలివిడిగా ఉండేవారని, ఆయన మరణం కాలనీ వాసులందరినీ బాధించిందని వారు గుర్తు చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఎడ్మ సత్యం మాట్లాడుతూ, తాళ్ల రాము కుటుంబానికి తమ వంతు సాయం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలబడటమే నిజమైన మానవత్వమని, రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎడ్మ కిష్టారెడ్డి ట్రస్ట్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

ఇబ్రహీంపట్నం, నవంబర్ 26 (విజన్ ఆంధ్ర) : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి టీఎస్ యూటిఎఫ్ ఇబ్రహీంపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రామకృష్ణ, పెరిక మల్లేష్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం యొక్క లక్ష్యాలను చిన్ననాటి నుంచి విద్యార్థులకు తెలియజేయాలని, రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించాలని ,రాజ్యాంగం విలువలను పెంపొందించుకోవాలని ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు కొరివి రవి, కోశాధికారి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు ఝాన్సీరామ్, నరసింహ, ప్రవీణ్ కుమార్, కోదండరాం, తదితరులు పాల్గొన్నారు.

కురిమిద్ద పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 26 (విజన్ ఆంధ్ర) : యాచారం మండలంలోని కురిమిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం దేశ ప్రజలకు అందించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి మౌలిక విలువలను వివరించారు. రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ గౌరవభావం కలిగి ఉండాలని, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పరిషత్ సభ్యుల వేషధారణలో విద్యార్థులు ప్రదర్శించిన పాత్రలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, రాణి, శ్రీనివాస్, వీరమణి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించే ఉత్తమ పౌరులుగా విద్యార్థులు ఎదగాలని ఈ కార్యక్రమం సందేశాన్నిచ్చింది.

జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన పండ్ల వ్యాపారికి 10 రోజుల జైలు శిక్ష



మెదక్, నవంబర్ 26:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) నర్సాపూర్ పట్టణంలోని చీఎ-765ణ జాతీయ రహదారిపై మెదక్ వైపు వెళ్లే మార్గంలో పండ్ల బండ్లను రోడ్డుపై ఏర్పాటు చేసి, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలిగించిన చైతన్యపురి కాలనీకి చెందిన పండ్ల వ్యాపారి శక్తి ఆకాష్, తండ్రి అనుబ్ సాయి, వయస్సు 30 సంవత్సరాలు పైబడిన వ్యక్తికి గౌరవనీయ న్యాయస్థానం 10 రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది. నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఏ. రంజిత్ కుమార్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో సదరు వ్యక్తి జాతీయ రహదారిపై పండ్ల బండిని ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. గత ఐదు నుంచి ఆరు నెలలుగా జాతీయ రహదారిపై బండ్లు ఏర్పాటు చేయవద్దని పోలీసుల ద్వారా పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా రహదారిని ఆక్రమిస్తూ వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం కలిగించినందుకు పోలీసు కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు.

ఈ కేసులో గౌరవనీయ నర్సాపూర్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ పి. బాలరెడ్డి గారు విచారణ అనంతరం నిందితుడు శక్తి ఆకాష్‌కు 10 రోజుల సాధారణ జైలు శిక్ష విధించారు. కోర్టు తీర్పు మేరకు నిందితుడిని సంగారెడ్డి జిల్లా కంది కేంద్ర కారాగారానికి తరలించారు.

నర్సాపూర్ పోలీసుల హెచ్చరిక:
జాతీయ రహదారులు, ప్రధాన రహదారులు, చౌరస్తాలు మరియు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి పండ్ల బండ్లు, చిరు వ్యాపారాలు నిర్వహించరాదు. దీనివల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ రహదారులను ఆక్రమించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు న్యాయస్థానం ద్వారా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని నర్సాపూర్ పోలీసులు స్పష్టం చేస్తున్నారు. ప్రజల భద్రత, సురక్షిత రాకపోకలే నర్సాపూర్ పోలీసుల ప్రధాన లక్ష్యం.

యాచారంలో 77వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 26 (విజన్ ఆంధ్ర) : యాచారం మండల కేంద్రంలోని వీహెచ్పీఎస్ కార్యాలయం వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి పోరాట దినోత్సవని పురస్కరించుకుని గురువారం వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠికను ప్రతి ఒక్కరూ చదివి రాజ్యాంగ విలువలు, హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవాన్ని కల్పించిందని, ముఖ్యంగా దివ్యాంగులు మరియు అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు రాజ్యాంగం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుంటి మల్లేశ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బోడ ముత్యాలు, ఎమ్మార్పీఎస్ యాచారం మండల అధ్యక్షుడు కంబాలపల్లి రవీందర్, మండల అధికార ప్రతినిధి కంబాలపల్లి మహేష్, మండల అధ్యక్షుడు చెక్క రమేష్, కొండల్, సత్యం, బాలేందర్, తదితరులు పాల్గొన్నారు.

సుజిత్-ప్రసన్నల వివాహ వేడుకకు ప్రముఖుల సందడి!

నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, మామిడి భీమ్ రెడ్డి తదితర ప్రముఖులు

వివాహ బంధం జీవితంలో నూతన అధ్యాయానికి నాంది -- మామిడి భీమ్ రెడ్డి

దంపతులు పరస్పర అవగాహన, ప్రేమాభిమానాలతో ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలి -- డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు

- సుజిత్--ప్రసన్నల వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

(ప్రత్యేక ప్రతినిధి) షాద్ నగర్, నవంబర్,26:

బిజినేపల్లి రంగయ్య--అంజమ్మ దంపతుల కుమారుడు సుజిత్, ప్రసన్నల వివాహ వేడుక ఘనంగా నిర్వహించగా పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ వివాహ వేడుకకు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ స్పోక్స్ పర్సన్, సీనియర్ పాత్రికేయులు డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, జన జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీమ్ రెడ్డి, సీసీఐ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుడు రంగన్న గౌడ్, రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి వై. సత్యనారాయణ రెడ్డి, గ్రామీణ వైద్యుడు చించోడు రాములు తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా జన జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ వివాహ బంధం అనేది ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదని, రెండు కుటుంబాల మధ్య ప్రేమానుబంధాలు, ఆత్మీయతలు పెంపొందించే పవిత్రమైన బంధమని పేర్కొన్నారు. నూతన వధూవరులు పరస్పర గౌరవం, నమ్మకం, సహకారంతో జీవితంలో ముందుకు సాగుతూ కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

అదేవిధంగా డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ దాంపత్య జీవితం ప్రేమ, అనురాగం, పరస్పర అవగాహన, సహనంతో కొనసాగినప్పుడే కుటుంబ జీవితం సంతోషంగా ఉంటుందని అన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి పరిస్థితిని ఇద్దరూ కలిసి ఎదుర్కొంటూ, పెద్దల ఆశీస్సులు, కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలతో ఆదర్శ దంపతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా వివాహ వేడుకకు విచ్చేసి తమ కుమారుడు సుజిత్, కోడలు ప్రసన్నలను ఆశీర్వదించిన ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ బిజినేపల్లి రంగయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ కుటుంబ వేడుకలో పాల్గొని నూతన దంపతులకు ఆశీస్సులు అందించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొంటూ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. వివాహ వేడుక ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రముఖుల సమక్షంలో సందడిగా సాగింది.